

మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ రాజమణి

సీనరేజీ గ్రాంట్‌ను విడుదల చేయించాలి

స్థాయీ సంఘ సమావేశంలో సభ్యుల డిమాండ్

వివరాలు 2లో..

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

మెదక్

20

శనివారం 19 ఆగస్టు 2017



నర్సాపూర్ పట్టణం




జగడం

నర్సాపూర్ పోలీస్ సబ్‌డివిజన్ ఏర్పాటుకు యత్నాలు

- కౌడిపల్లిలో ఏర్పాటు చేయాలంటూ సీఎంను కోరిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి
- ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న పోలీసుశాఖ
- నియోజకవర్గ కేంద్రాన్నికాదని మండలంలో ఎలా ఏర్పాటు చేస్తారు : బీజేపీ
- నర్సాపూర్‌లోనే డీఎస్పీ కార్యాలయం: మీడియాతో మదన్‌రెడ్డి
- కౌడిపల్లిలో సర్కిల్ ఆఫీసు మాత్రమే అంటూ తాజాగా ప్రకటన
- స్థానికంగా చర్చనీయాంశంగా మారిన వ్యవహారం!

5 లో



...la Madan Reddy
MLA
Nar...pur Constituency,
...dak District, Telangana State

Kowdipally Vill & Mdl,
Medak District, Telangana State.
Mobile : +91-94 40057151

Dt : 13.06.2017.

To
The Hon'ble Chief Minister,
Government of Telangana,
HYDERABAD.

Respected Sir,

Sub:- Narsapur Constituency – Narsapur Revenue Division – Medak District – Home Department – Proposal to submit for sanction and establishment of one DSP office at Kowdipally Mandal Headquarter for Narsapur Sub-Division with its jurisdiction of 1. Narsapur PS, 2. Kowdipally PS, 3. Chilpched PS, 4. Kolcharam PS, 5. Veldurthi PS and 6. Shivampet PS – Request – Regarding.

I would like to bring to your kind notice that the Narsapur Revenue Division is a newly formed Division during the re-organization of Districts in the state of Telangna and at Revenue Division level its consisting of (6) Mandals (i.e., Narsapur, Kowdipally, Chilpched (New Mandal), Kulcharam, Veldurthi and Shivampet) to look after the administrative correspondence relating to the concerned departments.

I submit that, when comes to the point of Law & Order at Sub-Division level, the Police stations of my constituency is administrating by the DSP, Medak (Kolcharam PS) and DSP, Toopran (Narsapur PS, Kowdipally PS, Shivampet PS and Veldurthi PS). Now, the Narsapur is a Revenue Division which was formed newly and there may be feasible tc establish a DSP Office at Kowdipally Mandal Headquarter as it is centered and covering all mandals (i.e., Narsapur, Kowdipally, Chilpched, Kulcharam, Veldurthi and Shivampet) to look after the law & order problems from above said mandal Police stations at Sub-Division level and there is sufficient land is available for construction of DSP office building at Kowdipally mandal. Further, I am giving consent for accommodation of temporary building until the construction of a new building at Kowdipally Mandal Headquarter.

Hence, I humbly request the Hon'ble Chief Minister, Telangana to kindly consider the matter and may be sanctioned and establish one DSP office for Narsapur Sub-Division at Kowdipally Mandal Headquarter for smooth administration at the earliest.

Thanking you sir,

Yours sincerely,

(CHILUMULA MADAN REDDY)

కౌడిపల్లిలో డీఎస్పీ కార్యాలయం ఏర్పాటు చేయాలని సీఎంకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి రాసిన లేఖ

మొక్కలను చిన్న పిల్లల్లాగా పెంచాలి

- తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి

5

ట్రాన్స్‌ఫార్మర్ కేంద్రంలో సమ్మెతో ఇబ్బందుల్లేవు

- టీఎస్‌ఎస్పీడీసీఎల్ ఎస్ఈ శ్రీనాథ్



4

వైద్యసేవల్లో ఫిర్యాదులకు హెల్ప్‌లైన్

- 040-39565339కు ఫిర్యాదులు సూచనలు
- పారదర్శకతకు అవకాశం

వైద్యం కోసం ప్రభుత్వాసుపత్రికి వెళితే వైద్యులు పట్టించుకోకపోయినా? సిబ్బంది దురుసుగా ప్రవర్తించినా, సరైన చికిత్స అందించకపోయినా, డబ్బులు వసూలు చేయాలని చూసినా తదితర సమస్యలను సర్కారు దృష్టికి తెచ్చేందుకు వైద్య విధాన పరిషత్ చర్యలు చేపట్టింది. ప్రభుత్వ ఆస్పత్రిలో ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే హెల్ప్‌లైన్ 040-39565339 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చు. సలహాలు సూచనలు కూడా ఇవ్వొచ్చు.

పేకాట రాయుళ్ల అరెస్టు

హుస్నాబాద్‌రూరల్: మండలంలలోఒకని పోతారం(ఎస్)లో పేకాట ఆడుతున్న ఆరుగురిని శుక్రవారం అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ. 2630 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సంజయ్‌కుమార్ తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడులు చేసి పెసరు రాములు, నంగునూరి సతీష్, మల్లం సదానందం, పిట్టల అయిలయ్య, మామిడి శేఖర్, మామిడి శ్రీనివాస్‌లను అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సీనరేజీ గ్రాంట్‌ను విడుదల చేయించాలి

• స్థాయీ సంఘ సమావేశంలో సభ్యుల డిమాండ్

సంగారెడ్డి టౌన్ : జిల్లా పరిషత్‌కు ప్రభుత్వం నుంచి రావాల్సిన సీనరేజీ గ్రాంట్‌తోపాటు ట్రాన్స్‌ఫర్ డ్యూటీస్‌ను విడుదల చేయించాలని పలువురు జడ్పీటీసీలు డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జడ్పీ చైర్‌పర్సన్ రాజమణిమురళీయాదవ్ అధ్యక్షతన గ్రామీణ అభివృద్ధి (రెండో స్థాయీ సంఘ), విద్యా వైద్యం (నాల్గో స్థాయీ సంఘం) సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి, ఉపాధిహామీ పథకం, జిల్లా పంచాయతీ విభాగం, యువజన, క్రీడల సంక్షేమం, ఉపాధి కల్పన, ఆర్టీసీ, పీసీబీ, జిల్లా సహకార సంస్థ, గృహనిర్మాణం, విద్యా, వైద్య ఆరోగ్యం, వయోజన విద్య, గ్రంథాలయ శాఖలపై సమీక్షించారు. పలువురు సభ్యులు మాట్లాడుతూ జిల్లా పరిషత్‌కు సీనరేజీ గ్రాంట్‌తోపాటు ట్రాన్స్‌ఫర్ డ్యూటీస్ విడుదల కాకపోవడంతో స్థానిక సంస్థలు నిర్వీర్యమయ్యే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. గనుల శాఖ ద్వారా ఇచ్చిన అనుమతుల కంటే ఎక్కువగా మొరాన్ని తరలిస్తూ కాంట్రాక్టర్లు అమ్ముకుంటున్నారని దీనిపై విచారణ చేపట్టాలన్నారు. డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణం పనులను వెంటనే ప్రారంభించి అర్హులైన వారికి లాటరీ విధానం ద్వారా ఇళ్లను కేటాయించాలని సూచించారు.శిథిలావస్థలో ప్రమాదకరంగా ఉన్న పాఠశాలలను గుర్తించి వెంటనే కూల్చి వేయాలని సూచించారు. సీఈవో రవి, జడ్పీటీసీలు రజియోద్దీన్ అహ్మద్, కొత్తపల్లి శారద, పడాల నాగరాణి, బాలగోని రామాగౌడ్, స్వరూప, కిషన్‌రావుపవర్, జడ్పి పర్యవేక్షకుడు ఎం.జమ్లానాయక్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు


క్షతగాత్రుడిని అంబులెన్స్ నుంచి బయటకు తీస్తున్న స్థానికులు

బెజ్జంకి: దుబాయ్‌లో మృతి చెందిన వ్యక్తి మృత దేహన్ని ఎయిర్ పోర్టు నుంచి అంబులెన్స్‌లో తీసుకువస్తుండగా మండలంలోని రాజీవ్ రహదారిపై ఆ వాహనం బోల్తాపడింది. ఈ ఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికులు, క్షత గాత్రులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లపెగడపల్ల మండలం రాములపల్లి గ్రామానికి చెందిన బడుగు రాజయ్య దుబాయ్‌లో మృతి చెందాడు. ఆయన మృతదేహన్ని బంధువులు అయిన లక్ష్మీనారాయణ, రాజేశం శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి అంబులెన్సులో స్వగ్రామానికి తీసుకెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. మండలంలోని బెజ్జంకి క్రాసింగ్ రాజీవ్ రహదారిపై వర్షం పడుతుండటంతో వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. వాహనంలో ఉన్న లక్ష్మీనారాయణకు చేయి విరుగగా రాజేశంకు డ్రైవర్ రమేశ్‌లకు తలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు ప్రైవేటు వాహనంలో ఆస్పత్రికి తరలించారు. గతంలో కూడా ఇదే ప్రాంతంలో వర్షం కారణంగా వాహనాలు అదుపు తప్పి అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని స్థానికులు తెలిపారు.

కుక్కల దాడిలో గొర్రెలు మృతి

- 10 జీవాలు మృతి
- రూ. 60 వేల నష్టం
- ఆదుకోవాలని బాధితుడి విన్నపం

మనోహరాబాద్ (తూప్రాన్): పాకలో ఉంచిన గొర్రెలపై ఊర కుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి. ఈ దాడిలో 10 గొర్రెలు మృత్యువాత పడిన సంఘటన మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కొండపూర్‌లో శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. స్థానికులు, బాధిత రైతు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మనోహరాబాద్ మండలం కాళ్లకల్ పంచాయతీ పరిధి కొండాపూర్‌కు చెందిన గొల్ల కొంరయ్య గొర్రెల పెంపకంతో జీవనోపాధి పొందుతున్నాడు. కొంరయ్య తన గొర్రెలను రాత్రివేళా ఊరు సమీపంలోని పాకలో ఉంచుతాడు. శుక్రవారం తెల్లవారుజామున గొర్రెల పాకపై ఊరకుక్కలు ఒక్కసారిగా ఐదారు దాడి చేసి గొర్రెలను కరిచి చంపేశాయి. ఈ దాడిలో 10 గొర్రెలు మృతిచెందడంతో బాధిత రైతు దాదాపు రూ. 60వేల నష్టపోయాడు. కొంరయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.



కుక్కల దాడిలో చనిపోయిన గొర్రెలు

సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి



కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న ఇందిర క్రాంతి పథం సిబ్బంది

మెదక్ అర్బన్: ఇందిర క్రాంతి పథంలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మెదక్ జిల్లా మండల సమైఖ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం రాందాస్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ భారతి హోళికేరికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు నీల, ఉపాధ్యక్షులు సునిత, సహాయ కార్యదర్శి ప్రదీప్, సాయిరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థి అదృశ్యం



నాగరాజు(ఫైల్)

చేగుంట: కళాశాలకు వెళ్లిన విద్యార్థి కనిపించకుండాపోయిన సంఘటన చేగుంటలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చందాయిపేటకు చెందిన వడ్ల నాగరాజు చేగుంటలోని ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. ఈ నెల 16వ తేదీన కళాశాలకు వెళ్తున్నానని ఇంటి నుంచి బయల్దేరిన నాగరాజు ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు తెలిసిన చోటల్లా వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. కళాశాలకు వెళ్లి కనబడకుండా పోయిన కుమారుడి ఆచూకీ కోసం నాగరాజు తండ్రి వడ్ల బ్రహ్మచారి చేగుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో కళాశాలకు వెళ్లే దారిలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు. వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు నాగరాజు నడుచుకుంటూ వెళ్లినట్లు సీసీ కెమెరా ఫుటేజీలో కనబడింది. తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేశారు. వడ్ల నాగరాజు ఆచూకీ కనబడితే 9849174855, 9640526367లకు సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు కోరారు.

ఖేల్-కూద్
రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

మెదక్ అర్బన్: రాష్ట్ర స్థాయిలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం మంచిర్యాలలో నిర్వహించిన ఖేల్-కూద్ పోటీల్లో మెదక్ పట్టణానికి చెందిన శిశుమందిర్ విద్యార్థులు ఆర్నిత్, అరుణ్ ప్రథమ స్థానంలో నిలిచారు. అంతేకాకుండా దక్షిణ భారత స్థాయి పోటీలకు వీరు ఎంపికయ్యారు. శుక్రవారం వాసవీ, వనితా క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులను సన్మానించి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. త్వరలో జరగనున్న పోటీల్లో విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వనితా క్లబ్ అధ్యక్షురాలు రాగి వనజ, పాఠశాల ప్రధానాచార్యులు చంద్రకళ, ఆచార్యులు అప్పల్‌నాయుడు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న వాసవీ, వనితా క్లబ్ సభ్యులు

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తికి తీవ్ర గాయాలు



చికిత్స పొందుతున్న వ్యక్తి

మనోహరాబాద్ (తూప్రాన్): మనోహరాబాద్ మండలం రామాయపల్లి వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి గాయపడ్డారు. రామాయపల్లి శివారులోని అతిధి హోటల్ హైవే రోడ్డుపై గుర్తు తెలియని వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని అంబులెన్స్‌లో గజ్వేల్ హాస్పిటల్‌కు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. ఇదిలా ఉండగా రామాయపల్లి శివారులో బైక్ అదుపు తప్పడంతో హైదరాబాద్‌కు చెందిన నదీమ్ తీవ్రంగా గాయపడ్డాడు. నదీమ్‌ను హైవే అంబులెన్స్‌లో హాస్పిటల్‌కు తరలించారు.

డీఎస్పీ నాగరాజును పరామర్శించిన దేవేందర్‌రెడ్డి



నాగరాజు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న దేవేందర్‌రెడ్డి

మెదక్ అర్బన్: ఈ నెల 12న తూప్రాన్ టోల్‌గేట్ వద్ద జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాంను అదుపులోకి తీసుకుంటున్న క్రమంలో గాయపడిన మెదక్ డీఎస్పీ నాగరాజును శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో టీఆర్ఎస్ రాష్ట్ర నేత దేవేందర్‌రెడ్డి పరామర్శించారు. ఆరోగ్యం పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఐదుగురిపై కేసు

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డిలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్‌పై దురుసుగా ప్రవర్తిస్తూ, బూతు మాటలతో దూషించినందుకు శుక్రవారం ఐదుగురిపై కేసు నమోదు చేసినట్టు పట్టణ సీఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. పట్టణానికి చెందిన అన్వర్, జాజ్‌అలీ, ఇలియాస్, షకీల్, తాజోద్దీన్‌పై కేసు నమోదు చేసినట్లు వివరించారు.



వైద్యసేవల్లో ఫిర్యాదులకు హెల్ప్‌లైన్

- 040-39565339 నంబర్‌కు నేరుగా సూచించొచ్చు
- పారదర్శకతకు అవకాశం

మెదక్ అర్బన్: వైద్యం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి వెళితే వైద్యులు పట్టించుకోవడం లేదా..? స్థానికంగా పనిచేసే సిబ్బంది దురుసుగా ప్రవర్తించడంతో పాటు నిర్లక్ష్యమైన సమాధానాలు ఇస్తున్నారా..? సరైన చికిత్స అందించడం లేదా..? ప్రసవం కోసం వెళితే కాన్పు చేశాకా ఆస్పత్రి సిబ్బంది డబ్బులు అడుగుతున్నారా..? తదితర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు తెలంగాణ వైద్యవిధాన పరిషత్ చర్యలు చేపట్టింది. తెలంగాణ వైద్య పరిషత్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేకంగా టెలిఫోన్ నంబర్‌ను కేటాయించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే హెల్ప్‌లైన్ 040-39565339 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చు. కేవలం ఫిర్యాదులే కాకుండా ప్రభుత్వ వైద్య శాలల్లో మరింత మెరుగైన సేవలందించేలా చేపట్టాల్సిన చర్యలపై సలహాలు, సూచనలను సైతం ఫోన్ ద్వారా నేరుగా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించవచ్చు.

ఆస్పత్రుల బలోపేతానికి

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రులను మరింత బలోపేతం చేస్తూ కార్పొరేట్ తరహాలో వైద్యసేవలను అందించేందుకుగానూ ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా ప్రభుత్వం వైద్య, వైద్యేతర, సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో ఆయా ఆస్పత్రిల్లో ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు వీలుగా ప్రత్యేక టెలిఫోన్ నంబర్‌తో పాటు ఓ విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఈ టెలిఫోన్ నంబర్ ద్వారా వచ్చే సమాచారం సంబంధిత విబాగాలకు చెందిన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా ప్రయత్నించేందుకు ఈ ప్రక్రియను చేపట్టారు.

క్షేత్రస్థాయిలో పనితీరుపై..

జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో మెరుగైన వైద్యం అందించే కార్యక్రమంలో భాగంగా హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేశారు. దీని ద్వారా క్షేత్ర స్థాయిలో జరిగే చికిత్స విధానం ప్రజల నుంచి నేరుగా తెలుసుకునే అవకాశం ఉండడం వల్ల దీనికి మంచి స్పందన వచ్చే అవకాశం ఉంది. రాష్ట్రంలో ఉండే పీహెచ్‌సీల నుంచి జిల్లా ఆస్పత్రుల వరకుప అన్నింటిని ఆదర్శంగా తీర్చిదిద్దడంతో పాటు పేదలకు అత్యాధునిక చికిత్స అందించడానికి కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో 19 పీహెచ్‌సీలు, 2 ఏరియా ఆస్పత్రిలు, 1 కమ్యూనిటీ హెల్త్ ఆస్పత్రి, 160 సబ్ సెంటర్ల ద్వారా రోగులకు సేవలందిస్తున్నారు.

రూ.3.65కోట్లతో అర్‌అండ్‌బీ భవనం

- మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట రూరల్: అత్యాధునిక వసతులతో జిల్లా రహదారులు, భవనాల శాఖ కార్యాలయ భవనం నిర్మిస్తున్నట్లు భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంగా ఏర్పాటు కావడంతో అనేక అభివృద్ధి పనులు చెపట్టినట్లు మంత్రి తెలిపారు. శుక్రవారం సిద్దిపేట పట్టణం హౌసింగ్ బోర్డు కాలని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ వెనక భాగంలో అర్ అండ్ బీ కార్యాలయ భవనం నిర్మించేందుకు కొబ్బరి కాయ కొట్టి భూమి పూజచేశారు. నూతనంగా నిర్మించే జిల్లా స్థాయి భవన నిర్మాణానికి రూ. 3.65కోట్లు మంజురు చేసినట్లు తెలిపారు. అనంతరం పట్టణంలోని హంస వారి రెడ్డి మెస్‌ను ప్రారంభించారు. మంత్రి నివాసం సమీపంలోని సూర్య హాస్పిటల్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో అంచనాల దుబ్బాక ఎమ్మెల్యే సొలిపేట రామలింగారెడ్డి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, అర్ అండ్ బీ జిల్లా అధికారి బాల్‌నర్సయ్య, మున్సిపాల్ ఛైర్మన్ రాజనర్సు, వైస్ ఛైర్మన్ అత్తర్ పటేల్, కౌన్సిలర్లు రవీందర్, మల్లికార్జున్, నాయకులు సంపత్‌రెడ్డి, రాంచంద్రం, వెంకటస్వామి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

భూనిర్వాసితులకు చెక్కుల పంపిణి

సిద్దిపేట కల్చరల్: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా రంగనాయకసాగర్ కుడికాలువ సిద్దిపేట మండలం వెల్కటూరు గ్రామ భూ నిర్వాసితులకు శుక్రవారం సిద్దిపేట ఆర్డీవో కార్యాలయంలో నష్టపరిహారం చెక్కులను మంత్రి హరీశ్‌రావు అందజేశారు. వెల్కటూరుకు చెందిన 36 మంది రైతులు సుమారు 29 ఎకరాల భూమిని కోల్పోయినందుకు వారికి రూ.2.25 కోట్ల చెక్కులు అందజేసినట్లు మంత్రి తెలిపారు. రెండు మూడు రోజుల్లో కోనాయిపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాల భూనిర్వాసితులకు కూడా నష్టపరిహారం అందజేస్తామన్నారు. కాళ్లకుంటకాలనీలో గతంలో మిషన్ భగీరథ కోసం తీసిన గుంతలో పడి ఇద్దరు చిన్నారులు మృతిచెందగా వారి కుటుంబీకులకు హరీశ్‌రావు రూ.2 లక్షల చెక్కు అందజేశారు.

కార్పొరేట్‌ను మించి వైద్యమందిస్తాం

- మొదటి డయాలసిస్ కేంద్రం సిద్దిపేటలోనే
- హరీశ్ సాధించేవరకు వదలడు
- దేశంలోనే మొదటి సారిగా సింగిల్ యూసేజ్ ఫిల్టర్ ఏర్పాటు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి
- పదిహేడేళ్ల నుంచి బాధపడుతున్న సుష్మా లాంటి వారి కోసమే ఈ కేంద్రం
- నెల రోజుల్లో 300 పడకల ఆస్పత్రిని ప్రారంభించుకుందాం
- కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఉచిత బస్‌పాస్‌లు
- భారీ నీటిపారుదల మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట కల్చరల్: సీఎం కేసీఆర్ సూచన మేరకు ప్రభుత్వాస్పత్రుల్లో కార్పొరేట్‌ను మించి వైద్యం అందిస్తున్నామని, రాష్ట్రంలోనే మొదటిసారిగా డయాలసిస్ కేంద్రాన్ని సిద్దిపేటలోనే ప్రారంభించుకున్నందుకు సంతోషంగా ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం సిద్దిపేటలోని ప్రభుత్వాస్పత్రిలో ఉచిత డయాలసిస్ కేంద్రాన్ని మంత్రులు లక్ష్మారెడ్డి, హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ హరీశ్‌రావు పట్టుదల కలిగిన వ్యక్తి అని సాధించేవరకు వదిలిపెట్టడని కొనియాడారు. రాష్ట్రంలో ఏ పథకం ప్రవేశపెట్టినా మొదటగా సిద్దిపేటలో ప్రారంభించేందుకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. దేశంలోనే మొదటిసారిగా డయాలసిస్ కోసం సింగిల్ యూసెజ్ ఫిల్టర్‌ను ఉపయోగిస్తున్న రాష్ట్రం తెలంగాణనే అని లక్ష్మారెడ్డి అన్నారు. గతంలో మల్టీ యూసెజ్ ఫిల్టర్ ఉండేదని దానిని ఉపయోగించడం వల్ల రక్తశుద్ధి సరిగా జరిగేది కాదన్నారు. గతంలో జిల్లా కేంద్రంలోని ఆస్పత్రుల్లో ఐసీయూ కూడా ఉండేదని కాదని ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఐసీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పేదల ఆరోగ్య సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని మంత్రి తెలిపారు. చిన్న చిన్న కారణాలతో మహిళల గర్భసంచి తీసేస్తున్నారని, ప్రతి జబ్బు కు వైద్యముంటుందని ఆయన వివరించారు. సాధ్యమైనంత వరకు పేయిన్ కిల్లర్ మందులను వాడొద్దని, కిడ్నీ చెడిపోవడానికి ఇది కూడా ఓ కారణమని ఆయన సూచించారు. దీనిపై వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇందుకోసం త్వరలో హెల్త్‌సర్వే చేపడుతామని మంత్రి లక్ష్మారెడ్డి తెలిపారు.


కేంద్రాన్ని ప్రారంభిస్తున్న లక్ష్మారెడ్డి, హరీశ్‌రావు

ప్రజలు ప్రైవేటు నుంచి ప్రభుత్వాస్పత్రికి వస్తున్నారు: మంత్రి హరీశ్‌రావు

అన్ని సౌకర్యాలు కల్పించి నైపుణ్యం కలిగిన సిబ్బందిని నియమించడంతో నేడు ప్రజలు ప్రైవేటు నుంచి ప్రభుత్వాస్పత్రులకు వస్తున్నారని భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో పదిహేడేళ్ల నుంచి సుష్మ అనే యువతి కిడ్నీలు చెడిపోయి ఆర్థికంగా కుంగిపోయి డయాలసిస్ చేయించుకోవడానికి ఇబ్బంది పడుతున్న సంగతి తన దృష్టికి రావడంతో హైదరాబాద్‌లో డయాలసిస్ చేయిస్తున్నాని ఆయన తెలిపారు. అలాంటి సుష్మలు ఎంతోమంది ఉన్నారని వారందరి కోసమే ఈ కేంద్రాన్ని ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. మొదటగా 5 బెడ్లతో ఉదయం 6నుంచి రాత్రి 10 గంటల వరకు ఈ కేంద్రంలో వైద్యసేవలను అందిస్తున్నామని తెలిపారు. నెల రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 40 డయాలసిస్ కేంద్రాలను ప్రారంభిస్తామన్నారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రోగుల కష్టాలు గమనించిన సీఎం కేసీఆర్ 40 ఉచిత డయాలసిస్ కేంద్రాలను ప్రారంభించేందుకు నిర్ణయించారన్నారు. నాడు గాంధీ ఆస్పత్రిలో మాత్రమే డయాలసిస్ కేంద్రం ఉండేదని, నేడు జిల్లా కేంద్రాల్లోని ప్రభుత్వాసుపత్రుల్లో కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గత ప్రభుత్వాలు పట్టించుకోపోవడంతోనే ఆస్పత్రుల అభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రభుత్వాస్పత్రుల్లో కార్పొరేట్ కన్నా మెరుగైనా సేవలందించడం వల్లనే ప్రజలు వైద్యం చేయించుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ కేంద్రంలో ఏర్పాటు చేసిన మిషన్లు నాసిరకం కాదని, నాణ్యమైనవన్నారు. ఫిల్టర్లను జర్మని నుంచి, మిషన్లను జపాన్ నుంచి తెప్పించామన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ ఆస్పత్రులను మరింత బలోపేతం చేస్తామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని సౌకర్యాలు ఉండడం వల్లనే అప్పుడే పుట్టిన శిశువులను ప్రభుత్వాస్పత్రుల్లోని ఫోటో థెరపీలో చికిత్స అందిస్తున్నారన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించామన్నారు. కల్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాల వల్ల లబ్ధిపొందిన వారు ప్రసవం కోసం ప్రభుత్వ ఆస్పత్రులకే రావాలని ఆయన కోరారు. నెల రోజుల్లో సిద్దిపేటలో 300 పడకల భవనాన్ని నిర్వహిస్తున్నామని, 23 రకాల డిపార్ట్‌మెంట్‌లతో వంద మందికి పైగా వైద్యులను నియమించామని, సేవలను రోగులు, ప్రజలు వినియోగించుకోవాలన్నారు. 80 శాతం వరకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ కాన్పులు జరిగేలా చూడాల్సిన బాధ్యత వైద్యాధికారులపై ఉందన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్థులకు త్వరలోనే ఉచిత బస్‌పాస్‌లు అందిస్తామని ఆయన తెలిపారు. అంతకుముందు మంత్రి హరీశ్‌రావు ఆస్పత్రిలో కిడ్నీ వ్యాధిగ్రస్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రామలింగారెడ్డి, ఎమ్మెల్సీ ఫారూఖ్ హుసేన్, జేసీ పద్మాకర్, మున్సిపల్ ఛైర్మన్ రాజనర్సు, జర్మనీ కంపెనీ, డీమెడ్ హెల్త్‌కేర్ ప్రతినిధులు లియాజ్‌ఖాన్, హకీబ్ డీఎం అండ్ హెచ్‌వో ప్రవీణ్‌చందర్, సూపరింటెండెంట్ నర్సింహం, జడ్పీ వైస్ ఛైర్మన్ రాగుల సారయ్య, కౌన్సిలర్లు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.


హరీశ్‌రావుతో మాట్లాడుతున్న వ్యాధిగ్రస్థులు


పరికరాలను పరిశీలిస్తున్న మంత్రులు


నూతన ఆస్పత్రి భవనాన్ని పరిశీలిస్తున్న మంత్రులు హరీశ్‌రావు, లక్ష్మారెడ్డి

చెక్కులు పంపిణి

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కోసం ఏ ఒక్కరికీ లంచం ఇవ్వొవద్దని మంత్రి హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం సిద్దిపేటలో 82 మంది లబ్ధిదారులకు రూ. 55.56 లక్షల చెక్కులను అందించారు.

సిద్దిపేట నుంచి బెంగుళూరుకు 'రాజధాని' బస్సు

- ప్రారంభించిన రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట టౌన్: రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాలకు వెళ్లేందుకు సిద్దిపేట ప్రజలకు సౌకర్యం కల్పిస్తున్నట్లు రాష్ట్ర భారీనీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ప్రజల సౌకర్యార్థం సిద్దిపేట నుంచి బెంగుళూరు వరకు బస్సు సర్వీసును ప్రారంభించినట్లు తెలిపారు. శుక్రవారం స్థానిక పాత బస్టాండ్‌లో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రాంలింగారెడ్డితో కలిసి జెండాను ఊపి నూతన బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సిద్దిపేటను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నట్లు చెప్పారు. మంత్రి బస్సులో ఆర్టీసీ డిపో మేనేజరుతో కలిసి టిక్కెట్టు తీసుకుని కొంతదూరం ప్రయాణం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్లు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు సాకి ఆనంద్, గుడాల శ్రీకాంత్, రామన్న, శేషుకుమార్, శేఖర్‌గౌడ్, లింగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్‌రావు

జగడమే !

- కౌడిపల్లిలో ఏర్పాటు చేయాలంటూ సీఎంను కోరిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి
- నియోజకవర్గ కేంద్రాన్ని కాదని మండలంలో ఎలా ఏర్పాటు చేస్తారు: బీజేపీ
- నర్సాపూర్‌లోనే డీఎస్పీ కార్యాలయం: మీడియాతో మదన్‌రెడ్డి
- స్థానికంగా చర్చనీయాంశంగా మారిన వ్యవహారం

నర్సాపూర్ పోలీస్ సబ్‌డివిజన్ ఏర్పాటుకు యత్నాలు



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, టీఆర్ఎస్ నేతలు(ఫైల్)

ఆంధ్రజ్యోతి, మెదక్: పోలీసు సబ్‌డివిజన్ ఏర్పాటు అంశం నర్సాపూర్ నియోజకవర్గంలో వివాదాస్పదమవుతోంది. ఎక్కడ ఏర్పాటు చేయాలన్న దానిపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం సాగుతోంది. నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్‌లో ఏర్పాటు చేయాలని విపక్షాలు కోరుతుండగా స్థానిక ఎమ్మెల్యే మాత్రం కౌడిపల్లి అయితే అన్ని మండలాలకు సౌలభ్యంగా ఉంటుందంటూ సీఎం కేసీఆర్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ మేరకు పోలీసుశాఖ సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తోంది. మంజూరుకు ముందే జగడంగా మారుతుండటం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. మరోవైపు కౌడిపల్లిలో డీఎస్పీ కార్యాలయ ఏర్పాటును తాను కోరలేదని ఎమ్మెల్యే తాజాగా ప్రకటించడం మరింత గందరగోళానికి దారితీస్తోంది.

డివిజన్‌గా మారినా ఒక్కటే కార్యాలయం

జిల్లాల పునర్విభజనలో 20 మండలాలు, మూడు రెవెన్యూ డివిజన్లతో జిల్లా ఏర్పాటయింది. కొత్త జిల్లాల ఏర్పాటు అంశం తెరపైకి వచ్చినపుడు నర్సాపూర్‌ను సంగారెడ్డి జిల్లాలో కలపాలని పలువురు ప్రభుత్వాన్ని మొదట్లో కోరారు. అయితే నర్సాపూర్‌ను డివిజన్ కేంద్రం చేయాలని పలు సంఘాలు రిలే నిరాహార దీక్షలు, బంద్ వంటి ఆందోళన చేపట్టడంతో ఎట్టకేలకు రెవెన్యూ డివిజన్‌గా ప్రభుత్వం ప్రకటించింది. దీని పరిధిలో నర్సాపూర్, చిలప్‌చెడ్, కౌడిపల్లి, శివ్వంపేట మండలాలతో ఏర్పాటు చేశారు. రెవెన్యూ డివిజన్‌గా మారితే పలు శాఖల కార్యాలయాలు తరలివస్తాయని స్థానికులు ఆశించినా అది ఇంకా కార్యరూపం దాల్చడం లేదు. ఒక్క ఆర్డీవో కార్యాలయం మాత్రమే ఇప్పటి వరకు ఉంది. పోలీసు సబ్ డివిజన్, విద్యుత్ డీఈఈ పోస్టులు మంజూరవుతున్నాయని స్థానికంగా ప్రచారం సాగుతున్నప్పటికీ ప్రభుత్వం వైపు నుంచి మాత్రం స్పందన రాలేదు.

కౌడిపల్లిలో డీఎస్పీ కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరిన ఎమ్మెల్యే

జిల్లాలో మెదక్, తూప్రాన్ పోలీసు సబ్ డివిజన్లు మాత్రమే ఉన్నాయి. నర్సాపూర్‌ను మూడో సబ్‌డివిజన్‌గా మార్చేందుకు గత కొంతకాలంగా ప్రయత్నాలు సాగుతున్నాయి. నియోజకవర్గంలోని నర్సాపూర్, శివ్వంపేట, వెల్దుర్తి, కౌడిపల్లి, చిలప్‌చెడ్ పోలీస్‌స్టేషన్లు తూప్రాన్ సబ్ డివిజన్ పరిధిలోఉండగా కొల్చారం మాత్రం మెదక్ ఉంది. ఒకే నియోజకవర్గంలోని మండలాలు రెండు సబ్ డివిజన్ పరిధిల్లో ఉండటం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని నర్సాపూర్ నియోజకవర్గానికి ప్రత్యేకంగా పోలీసు సబ్ డివిజన్ కార్యాలయాన్ని మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కొద్ది కాలం క్రితం సీఎం కేసీఆర్‌ను కోరారు. ఈ మేరకు గత జూన్ 13వ తేదీన తన లెటర్‌హెడ్‌పై సీఎంకు వినతి పత్రం సమర్పించారు. కౌడిపల్లి కేంద్రంగా నర్సాపూర్ పోలీసు సబ్ డివిజన్ ఏర్పాటు చేస్తే అన్ని మండలాలకు సౌలభ్యంగా ఉంటుందని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆ లేఖలో కోరారు. డీఎస్పీ కార్యాలయం కోసం అవసరమైన స్థలం కౌడిపల్లి మండలంలో అందుబాటులో ఉందని పేర్కొన్నారు. పక్కా భవనం నిర్మాణం అయ్యే వరకు తాత్కాలిక కార్యాలయం, వసతి కూడా కౌడిపల్లిలో ఇబ్బంది లేదని వినతి పత్రంలో ఎమ్మెల్యే తెలిపారు. సీఎం కార్యాలయ సూచనతో ఎమ్మెల్యే వినతిని పరిశీలించాలని ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజీవ్‌త్రివేది గత నెల 4వ తేదీన డీజీపీ కార్యాలయానికి లేఖ రాశారు. ఉన్నతాధికారుల సూచనతో హైదరాబాద్ రేంజ్ ఐజీ జూలై చివరి వారంలో మెదక్ జిల్లా ఎస్పీకి ఆదేశాలిచ్చారు. కౌడిపల్లిలో పోలీసు సబ్ డివిజన్ ఏర్పాటు సాధ్యాసాధ్యాలు, ఇతర వివరాలను పంపాలని ఐజీ మెదక్ జిల్లా ఎస్పీ చందనాదీప్తికి నోట్‌లో పేర్కొన్నారు. నర్సాపూర్ నియోజకవర్గం జనాభా, విస్తీర్ణం, క్రైమ్ రేట్ మొత్తం 11 అంశాలపై నివేదిక ఇవ్వాలని జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఈనెల 7వ తేదీన మెదక్, తూప్రాన్ డీఎస్పీలకు ఆదేశాలిచ్చారు. కౌడిపల్లిలో పోలీసు సబ్ డివిజన్ ఏర్పాటుపై పోలీసుశాఖ ఉన్నతాధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ మేరకు త్వరలోనే ప్రతిపాదనలు కూడా ప్రభుత్వానికి పంపనున్నట్లు సమాచారం. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుని ఉత్తర్వులు జారీ చేస్తుంది.



నర్సాపూర్ చౌరస్తా

కౌడిపల్లిని ప్రతిపాదించడంపై బీజేపీ అభ్యంతరం

నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్‌ను కాదని కౌడిపల్లిలో డీఎస్పీ కార్యాలయం ఎలా ఏర్పాటు చేస్తారని, నియోజకవర్గానికి మంజూరవుతున్న అన్నింటినీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తన సొంత మండలం అయిన కౌడిపల్లికి తరలిస్తున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈనెల 16న జరిగిన నర్సాపూర్ మండల సర్వసభ్య సమావేశంలో నర్సాపూర్ ఎంపీటీసీ-3 సురేష్ మాట్లాడుతూ డీఎస్పీ, విద్యుత్‌శాఖ డీఈఈ కార్యాలయాలను నర్సాపూర్ కాకుండా కౌడిపల్లిలో ఏర్పాటు చేసే యోచనలో ఎమ్మెల్యే ఉన్నారని, ఇది సరికాదంటూ ఆందోళన వ్యక్తం చేశారు. నర్సాపూర్‌కు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఆ ప్రతిపాదనలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

కౌడిపల్లి కాదు.. నర్సాపూర్‌లోనే : ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

మండల సర్వసభ్య సమావేశంలో బీజేపీ సభ్యుడు చేసిన ఆరోపణలపై ఎమ్మెల్యే మదన్‌రెడ్డి స్పందించారు. గురువారం నర్సాపూర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ 'నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ లోనే డీఎస్పీ కార్యాలయం ఏర్పాటు చేయాలని తాను సీఎంను కోరినట్లు చెప్పారు. కౌడిపల్లిలో సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేయా లని వినతిపత్రం ఇచ్చానన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని' ఎమ్మెల్యే ప్రజలకు పిలుపు నిచ్చారు. కాని ఆయన సీఎంకు ఇచ్చిన వినతిపత్రానికి, గురువారం విలేకరుల సమావేశంలో చేసిన ప్రకటన పూర్తి విరుద్ధంగా ఉంది. కౌడిపల్లి మండల కేంద్రంలోనే డీఎస్పీ కార్యాలయం ఏర్పాటు చేయాలని సీఎంకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆయన వినతితోనే పోలీసు ఉన్నతాధికారులు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నారు. పోలీసు సబ్ డివిజన్ ఏర్పాటు అంశం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. కార్యాలయం ఏర్పాటుకు ముందే వ్యవహారం రాజకీయ రంగు పులుముకుంటే మొదటికే మోసం వస్తుందని పలువురు ఆందోళన చెందుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రాంతాన్ని ఎంపిక చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. కౌడిపల్లి పోలీస్ సబ్ డివిజన్‌పై నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారుల నుంచి తనకు ఆదేశాలు వచ్చాయని జిల్లా ఎస్పీ చందనాదీప్తి ఆంధ్రజ్యోతి ప్రతినిధికి వివరణ ఇచ్చారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు బొడ్ల శ్రీనివాస్



జిల్లా కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడుశ్రీనివాస్

మెదక్ అర్బన్: సీపీఎస్‌ను రద్దు చేసి ఉపాధ్యాయ, ఉద్యోగుల సామాజిక బద్దతను కాపాడుతున్న పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు బొడ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశాన్ని శుక్రవారం ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి ప్రణీద్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కొత్తగా ఏర్పడిన ఏకీకృత సర్వీస్ నిబంధనల ద్వారా ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలన్నారు. రాష్ట్ర తొలి పీఆర్‌సీని అమలు చేయడానికి నూతన పీఆర్‌సీ కమిటీని వేయాలన్నారు. విద్యాశాఖలో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేసేందుకు నియామక ప్రక్రియను చేపట్టాలన్నారు. 398 స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ బాధ్యులు పాల్గొన్నారు.

మొక్కలను చిన్న పిల్లల్లాగా పెంచాలి

మనోహరాబాద్ (తూప్రాన్): హరితహారంలో నాటిన మొక్కలను చిన్న పిల్లలాగా పెంచాలని తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేటలో ఎవెన్యూ ప్లాంటేషన్ చేపట్టారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎలక్షన్‌రెడ్డి మాట్లాడుతూ మొక్కలపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇతర దేశాల్లో చెట్లను నరికితే హత్య కేసుల్లాంటి కేసులు నమోదు చేస్తారన్నారు. చెట్లకు అంత ప్రాధాన్యత ఉంటుందని, చెట్లు పెరిగితే సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. దేశ భవిష్యత్తు హరితహారంలోనే ఉంటుందని, అందుకే ముఖ్యమంత్రి హరితహారం చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నోసేవలు చేస్తున్నాడని, ప్రతి ఇంటికి నీళ్లు అందించేందుకు మిషన్‌భగీరథ కార్యక్రమం చేపట్టినట్లు ఎలక్షన్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో ఓజే మధు, ఎంపీడీవో శ్రీనివాస్ రావు, తహసీల్దారు నజీబ్ అహ్మద్, సర్పంచు శివ్వంగోని సుగుణమ్మ, ఎంపీటీసీ మంజుల, డిప్యూటీ తహసీల్దారు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, నోబుల్ కళాశాల చైర్మన్ నాగార్జున, టీఆర్ఎస్ నాయకులు పెంటాగౌడ్, రమేష్‌గౌడ్ పాల్గొన్నారు. హైవే 44 నుంచి లింగారెడ్డిపేట వరకు ఎవెన్యూ ప్లాంటేషన్ చేశారు. నోబుల్ కళాశాల అవరణలో సైతం మొక్కలు నాటారు.



మొక్కను నాటుతున్న ఎలక్షన్‌రెడ్డి

ట్రాన్స్‌ఫార్మర్ కేంద్రంలో సమ్మెతో ఇబ్బందుల్లేవు

- టీఎస్‌సీపీడీసీఎల్ ఎస్ఈ శ్రీనాథ్

తూప్రాన్: ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రాలు (ఎస్‌పీఎం)లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెతో ఇబ్బందులేవి లేవని టీఎస్‌సీపీడీసీఎల్ ఎస్ఈ శ్రీనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం తూప్రాన్‌లోని ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రంను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఈ శ్రీనాథ్ మాట్లాడుతూ జిల్లాలో 5 ఎస్‌పీఎం కేంద్రాలున్నాయన్నారు. ఇందులో సగటున 5 నుంచి 10 ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతుకు విచ్చేస్తున్నట్లు తెలిపారు. కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు నిర్వహించలేనందున హైదరాబాద్ కేంద్రాల నుంచి తీసుకువస్తున్నట్లు చెప్పారు. ఎస్‌పీఎం కేంద్రాలలో సమ్మె ప్రధానంగా పాత మెదక్, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలోనే ఉందన్నారు.. వ్యవసాయానికి గతంలో 5.5 మిలియన్ యూనిట్ల భారం ఉండగా, 24 గంటల విద్యుత్ సరఫరాతో 8.5 మిలియన్ యూనిట్లకు పెరిగిందన్నారు. రైతులు అవసరం మేరకే విద్యుత్‌ను వాడుకోవాలని, ఆటోమోటిక్‌లను తొలగించుకోవాలని ఎస్ఈ శ్రీనాథ్ సూచించారు. తూప్రాన్ డీఈ సుభాష్, ఎస్‌పీఎం ఏడీఈ నవీన్‌రెడ్డి, ఏఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సినిమాలు

నర్సాపూర్

సాయి	జయ జానకి నాయక
శ్రీనివాస	నేనే రాజు నేనే మంత్రి

రామాయంపేట

సంతోష్	నక్షత్రం
సాయిరామ్	ఫిదా

పెద్దశంకరంపేట

లక్ష్మి	జయ జానకి నాయక

మెదక్

సినీమ్యాక్స్	ఫిదా
గంగినేని	నేనే రాజు నేనే మంత్రి
సాగర్	లై

అత్యవసర పనులపై స్పందించండి

- వర్షాకాలం దృష్ట్యా శానిటేషన్ పనుల్లో వేగం పెంచాలి
- అధికారులకు మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ ఆదేశం

మెదక్ మున్సిపాలిటీ: వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను, సిబ్బందిని మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ ఆదేశించారు. పట్టణంలోని 12వ వార్డు పరిధిలో శుక్రవారం కౌన్సిలర్ ఐతారం నర్సింలుతో కలిసి పర్యటించారు. వార్డుల్లో నిలిచిన మురుగునీరు, వర్షపు నీటిని వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షపు నీరు ఒకే ప్రాంతంలో నిలవడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశముందని, వెంటనే పనులు చేపట్టాలని ఏఈ చిరంజీవులను ఆదేశించారు. ఖాళీ స్థలాల్లో వర్షపు నీరు నిలవకుండా బయటకు పంపించే ఏర్పాట్లు చేయాలని, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా ఉండేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. అలాగే.. పట్టణ ప్రజలు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మూతలు లేకుండా నీటిని నిల్వ చేయొద్దని, దానివల్ల దోమలు వ్యాప్తి చెందుతాయన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చైర్మన్ మల్లికార్జున్ వెంట నాయకులు ప్రభురెడ్డి, సిబ్బంది సలీం తదితరులు ఉన్నారు.



12వ వార్డులో సమస్యలను తెలుసుకుంటున్న చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్

కలెక్టరేట్ వద్ద ఐకేపీ ఉద్యోగుల ధర్నా



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఐకేపీ ఉద్యోగులు

మెదక్: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మండలస్థాయి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇందిరాక్రాంతి పథం డీఆర్డీవో, ఎంఎస్ సిబ్బంది తమ సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. సెర్ప్ హెచ్ఆర్ పాలసీని వర్తింపజేయాలని, కనీస వేతనాన్ని రూ.18,500 పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, ఆరోగ్య బీమా కల్పించాలని, హెల్త్‌కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షురాలు నీల, ఉపాధ్యక్షురాలు సునీత, ప్రధానకార్యదర్శి రమాదేవి, సహాయ కార్యదర్శి ప్రదీప్, కోశాధికారి సాయిరెడ్డి పాల్గొన్నారు.

పోస్టల్ ఉద్యోగుల నిరవధిక సమ్మె



నిరవధిక సమ్మె చేస్తున్న తపాలా ఉద్యోగులు

హవేళీఘణపూర్: మండల కేంద్రంలోని పోస్టాఫీస్ కార్యాలయం ఎదుట శుక్రవారం పోస్టల్ ఉద్యోగులు భోజన విరామ సమయంలో నిరవధిక సమ్మె చేశారు. ఏఐజీడీఎస్‌యూ యూనియన్ సెక్రటరీ ఆబేద్‌మియా మాట్లాడుతూ జీడీఎస్ కమిటీ రిపోర్టును అమలు చేయాలని, జీడీఎస్‌లకు 8 గంటల పని కల్పించి, సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలన్నారు. ఉద్యోగులందరికీ పెన్షన్ మంజూరు చేయాలని, టార్గెట్ పేరుతో జీడీఎస్‌లను బలవంతం చేయడం, వేధించడం ఆపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో లోహిత్‌రెడ్డి, రాజిరెడ్డి, అలీముద్దీన్, చంద్రారెడ్డి, బాలయ్య, రవీందర్, ఖాలేద్, యూనుస్, బాబురావు, కిషోర్ పాల్గొన్నారు.

నేడు సిద్ధేశ్వరస్వామికి జలాభిషేకం

హవేళీఘణపూర్: లోక కల్యాణార్థం, వర్షాలు కురిసి పంటలు పండాలని మండల పరిధి ముత్తాయికోట గ్రామంలోని సిద్ధేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి 24 గంటల జలాభిషేకం జరుగుతుందని ఆలయ పూజారి గోవింద్‌మహరాజ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

టీజీవీపీ సభ్యత్వ నమోదు

హవేళీఘణపూర్: మండల కేంద్రంలోని డైట్ కళాశాలలో, రెసిడెన్షియల్ స్కూల్‌లో శుక్రవారం టీజీవీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు వినోద్‌కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైట్ కళాశాల హాస్టల్‌లో గదులకు కిటికీలు, తలుపులు సరిగా లేకపోవడంతో ఈగలు, దోమలు వస్తున్నాయని, విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చామని, రాష్ట్ర ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు హాస్టల్ ఏర్పాటు చేస్తే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. డైట్ కళాశాలలో లెక్చరర్ పోస్టులను భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేకుంటే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో టీజీవీపీ నాయకులు రాజు, కృష్ణ, విజయ్, కల్యాణ్, భూకర్షేష్ పాల్గొన్నారు.

'విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించండి'

నిజాంపేట: మండలంలోని కల్వకుంట, నార్లాపూర్, వెంకటాపూర్, తిప్పన్నగుల్ల గ్రామాల్లోని దాదాపు 100 మంది విద్యార్థులు ఆర్టీసీ బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నారని నిజాంపేట మండల ఎస్ఎఫ్ఐ కార్యదర్శి జగన్ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల సమయంలో బస్సులు లేకపోవడంతో వారు కాలినడకన వెళ్లాల్సి వస్తోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ అధికారులు ఈ మార్గంలో బస్సులు నడపాలని జగన్ కోరారు.

వీఆర్ఏ, వీఆర్వోలను విలీనం చేస్తే ఆందోళన చేస్తాం

- సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు బాలమణి

చిన్నశంకరంపేట: వీఆర్ఏ, వీఆర్వోలను వ్యవసాయశాఖలో విలీనం చేయవద్దని సీఐటీయూ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో తహసీల్దార్ సహదేవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు బాలమణి మాట్లాడుతూ రెవెన్యూశాఖలో పనిచేస్తున్న వీఆర్ఏ, వీఆర్వోలు పలు శాఖలకు అనుసంధానంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. వీరిని వ్యవసాయశాఖలో విలీనం చేస్తామన్న ప్రభుత్వ ఆలోచనలు విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రాన్నిస్తున్న సీఐటీయూ నాయకులు

'క్రీడాకారులను ప్రభుత్వం మరింత ప్రోత్సహించాలి'

మెదక్ అర్బన్: యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ద్వారకా చారిటబుల్ సొసైటీ చైర్మన్ మ్యాడం బాలకృష్ణ కోరారు. శుక్రవారం హవేళీఘణపూర్, బొగుడ భూపతిపూర్ గ్రామానికి చెందిన యువసేన యూత్ అసోసియేషన్‌కు క్రికెట్ కిట్, వాలీబాల్ సామగ్రిని ఆయన అందజేసి మాట్లాడారు. క్రీడాకారులను ప్రభుత్వం మరింత ప్రోత్సహిస్తే జిల్లా, రాష్ట్ర స్థాయితో పాటు జాతీయ స్థాయిలో రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కుమార్, బాబు, యూత్ అసోసియేషన్ సభ్యులు బాలరాజు, యాదగిరి, నాగరాజుగౌడ్, రవి, సుధాకర్, ప్రభాకర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



యువకులకు క్రికెట్, వాలీబాల్ కిట్లు అందజేస్తున్న మ్యాడం బాలకృష్ణ

గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

- ఎస్ఐ జానయ్య సూచన

రేగోడు: గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ జానయ్య సూచించారు. శుక్రవారం రేగోడు పోలీస్ స్టేషన్ ఆవరణలో పీఎస్ కమిటీ సమావేశం జరిగింది. గ్రామాల్లో గణేశ్ మండపాల వివరాలు, మైక్, ఇతర కార్యక్రమాలకు అనుమతులు తీసుకోవాలని ఎస్ఐ తెలిపారు. మండపాల వద్ద ప్రతి రోజు ఒకరు ఉండాలని సూచించారు. ఇతరులకు ఇబ్బంది కలుగకుండా భక్తి పాటలు మాత్రమే వినిపించాలన్నారు. డీజేలు పెట్టకూడదని, మండపాల వద్దకు అపరిచిత వ్యక్తులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన పేర్కొన్నారు. పిల్లలను దృష్టిలో పెట్టుకుని మండపాలకు విద్యుత్ తీగలను జాగ్రత్తగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కమిటీ సమావేశానికి సర్పంచులు సునీత, రవీందర్, నాయకులు భూంరెడ్డి, రాములు, ఎల్ఐసీ క్లబ్ చైర్మన్ చంద్రశేఖర్, యూత్ అధ్యక్షుడు క్రిష్ణ, దత్తు తదితరులు హాజరయ్యారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ జానయ్య

రేపటి ఐక్యవేదిక సమావేశాన్ని జయప్రదం చేయాలి

- టీమాస్ ఫోరం జిల్లా నేత మల్లేశం

మెదక్: టీఎన్జీవో భవనంలో ఆదివారం తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు టీమాస్ ఫోరం జిల్లా నేత మల్లేశం పిలుపునిచ్చారు. శుక్రవారం మెదక్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో కేంద్రంలో మోదీ పాలన, రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలన తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలను నీరుగారుస్తున్నాయన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు అంతకంతకూ పడిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల హక్కులను కాపాడేందుకు ప్రజా సంఘాలు, వర్గపోరాట సంఘాలు ఒకే వేదిక ద్వారా ఐక్యగళం విప్పడం ప్రస్తుత పరిస్థితుల్లో అవసరమన్నారు. జిల్లాలోని బీసీ, ఎంబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, క్రిస్టియన్ ఇతర సామాజిక సంఘాలు ఈ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

5, 6 తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

- బాలికల గురుకుల ప్రిన్సిపాల్ సుజాతారావు

మెదక్ అర్బన్: స్థానిక గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 5, 6 తరగతుల్లో ప్రవేశానికి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సుజాతారావు తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఐదో తరగతిలో ఏ, బీ సెక్షన్‌లో 10 ఖాళీలు, ఆరో తరగతిలో రెండు సెక్షన్లలో కలిపి 11 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. గతంలో ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థినులతో పాటు పరీక్ష రాయని వారికి కూడా అవకాశం కల్పిస్తామన్నారు. ఉచిత భోజన, వసతి ఉందని, గిరిజన బాలికలు మాత్రమే ఈ పాఠశాలలో చేరికకు అర్హులని సుజాతారావు పేర్కొన్నారు.



మాట్లాడుతున్న సుజాతారావు

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'

రేగోడు: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి రాములు, మండలాధ్యక్షులు సాయిలు అన్నారు. శుక్రవారం 'చలో శంషాబాద్' వాల్‌పోస్టర్‌ను రేగోడులో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మల్లిమన, ఖాజా, బీరయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలి

• జిల్లా కన్వీనర్ చింత అడివయ్య



నాయీబ్రాహ్మణ నూతన కమిటీ సభ్యులు

హవేళీఘణపూర్: నాయీబ్రాహ్మణులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని నాయీబ్రాహ్మణ జిల్లా కన్వీనర్ చింత అడివయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన హవేళీఘణపూర్‌లో నాయీబ్రాహ్మణ గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షుడిగా శంకర్‌నాయీ, ప్రధాన కార్యదర్శిగా అశోక్‌నాయీ, ఉపాధ్యక్షుడు సత్తయ్యనాయీ, ఉప కార్యదర్శిగా నర్సింలునాయీ, కోశాధికారిగా వెంకటేశంనాయీ, కార్యవర్గ సభ్యులుగా వెంకట్‌నాయీ, కిష్టయ్యనాయీ, ప్రవీణ్‌నాయీ, నరేశ్‌నాయీ, ఎగొండానాయీ, ముఖ్యసలహాదారులుగా సాయిలు, మల్లయ్య, నర్సమ్మ, అశోక్‌ను ఎనుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శంకర్‌నాయీ మాట్లాడుతూ నాయీబ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రభుత్వం రూ.250 కోట్లు కేటాయించిందని, కమిటీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

హవేళీఘణపూర్‌లో భూ రికార్డుల సర్వే



భూ రికార్డుల సర్వే నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారి

హవేళీఘణపూర్: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం భూ రికార్డుల సర్వేను వీఆర్వో ప్రభు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని రైతులందరూ తప్పనిసరిగా భూ రికార్డుల సర్వే చేయించుకోవాలని, ఇందుకోసం ఆధార్‌కార్డు నంబరు, ఫొటో, ఫోన్ నంబర్లను ఇవ్వాలని, వలస వెళ్లిన రైతులకు సమాచారం అందించాలని సూచించారు. సర్వే నిర్వహణకు రైతులందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ శివరాములు, ఏసు, రైతులు రవీందర్, రమేశ్, బాల్‌రాజు, లింగం, రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బస్సుకు తప్పిన ప్రమాదం

చిన్నశంకరంపేట: ఆర్టీసీ బస్సుకు తృటిలో ప్రమాదం తప్పింది. శుక్రవారం మధ్యాహ్నం మెదక్ నుండి చేగుంట వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు(ప్రైవేటు)టీఎస్ 15 యూబీ 1341 అంబాజీపేట శివారులో పొలంలోకి దూసుకెళ్లి ప్రమాదానికి గురయ్యేది. ఆ ప్రాంతంలో రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా మట్టి పోసి నిర్మాణం చేపడుతున్నారు. ఎదురుగా వేగంగా వచ్చిన లారీని తప్పించబోయిన బస్సు డ్రైవర్ బ్రేక్ వేశాడు. దీంతో బస్సు పొలాల్లోకి వెళుతుండడంతో డ్రైవర్ శివరాలు అప్రమత్తమవడంతో తృటిలో ప్రమాదం తప్పిందని ప్రయాణికులు తెలిపారు. రెండు సంవత్సరాల నుంచి రోడ్డు వెడల్పు పనులు నత్తనడకన సాగుతుండడంతోనే ఈ ఘటన చోటుచేసుకుందని ప్రయాణికులు మండిపడ్డారు. ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులు రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



అంబాజీపేట గ్రామ శివారులో రోడ్డు పక్కకు ఒరిగిన బస్సు

అధికారుల తీరుతో కుంటుపడుతున్న అభివృద్ధి

• అల్లాదుర్గం అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షుడు బ్రహ్మం

• పంచాయతీరాజ్ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయంలో అధికారులు లేకపోవడంపై అసహనం

అల్లాదుర్గం: పాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం నూతన జిల్లాలు, మండలాను ఏర్పాటు చేసి ప్రజలకు మరింత చేరువ కావాలన్న ఉద్దేశంతో ఏర్పాటు చేసిన కార్యాలయాలు అధికారులు లేక బోసిపోతున్నాయని, దీంతో అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయని అల్లాదుర్గం అసెంబ్లీ సాధన సమితి అధ్యక్షుడు కంచరి బ్రహ్మం అన్నారు. శుక్రవారం స్థానిక పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఉపకార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయంలో అధికారులు లేక ఖాళీ కుర్చీలు మాత్రమే దర్శనం ఇవ్వడంపై బ్రహ్మం అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బంగారు తెలంగాణగా తీర్చిదిద్దాలన్న సంకల్పాన్ని కొందరు అధికారులు నీరుగారుస్తున్నారన్నారు. ఈ డివిజన్ కార్యాలయంలో సంబంధిత అధికారులు నిత్యం విధులకు హాజరుకావడం లేదని, సొంత పనులకే పరిమితమవుతున్నారన్న ఆరోపణలు రావడంతో తాము ఈ కార్యాలయాన్ని సందర్శించామన్నారు. తీరా ఇక్కడకు వచ్చాక అధికారులు లేక కార్యాలయం ఖాళీ కుర్చీలతో దర్శనమిచ్చిందని ఆయన వాపోయారు. ప్రధానంగా డిప్యూటీ ఈఈ ఇన్‌చార్జి పేరుతో సంగారెడ్డి జిల్లా జోగిపేట కార్యాలయానికే పరిమితం కావటం, ఈ కార్యాలయ నిర్వహణను పట్టించుకోకపోవడంతో కింది స్థాయి సిబ్బంది కూడా అదే తరహాలో వ్యవహరిస్తున్నారని బ్రహ్మం ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పలు పథకాల ద్వారా నిధులను మంజూరు చేసిందన్నారు. అయితే డివిజన్ పరిధిలోని ఆయా మండలాల్లో ఆ పనులు ప్రారంభం కాకపోవటానికి అధికారుల పని తీరే నిదర్శనమన్నారు. అధికారుల తీరును జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళతామని ఆయన స్పష్టం చేశారు. బ్రహ్మం వెంట సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బాల్‌రాజ్, నాయకులు మధుసూదన్, లింగం తదితరులు ఉన్నారు.



పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయంలో సిబ్బంది లేక ఖాళీగా ఉన్న కుర్చీలను చూపుతున్న సాధన సమితి నాయకులు

పిల్లలకు ఎంఆర్ టీకాలు వేయిద్దాం.. తట్టును తరిమేద్దాం

• చిల్వర్ సర్పంచ్ లక్ష్మీఅంజాగౌడ్

అల్లాదుర్గం: తట్టు, రూబెల్లా వ్యాధి నివారణకు పిల్లలందరికీ టీకాలు వేయించాలని, ఇందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని అల్లాదుర్గం మండలం చిల్వర్ గ్రామ సర్పంచ్ లక్ష్మీఅంజాగౌడ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కందర్ప కోరారు. శుక్రవారం ఆ గ్రామ పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల లోపు వయస్సుగల పిల్లలందరికీ ఈ టీకాలను తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్దన్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ వైద్య సిబ్బంది కిష్టయ్య, సుజాత, హసీనా, ఆశా వర్కర్లు ఫాతిమా, అరుణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిబాబా పాల్గొన్నారు.



విద్యార్థినికి టీకా వేస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది

మొక్కల ఎదుగుదలకు కృషి చేయాలి

• ఎక్సైజ్ సీఐ గోపాల్‌నాయక్

అల్లాదుర్గం: హరితహారం కార్యక్రమంలో నాటిన ప్రతి మొక్క ఎదుగుదలకు ప్రజలు కృషి చేయాలని ఎక్సైజ్ సీఐ గోపాల్ నాయక్ కోరారు. హరితహారంలో భాగంగా శుక్రవారం అల్లాదుర్గం మండలం మాందాపూర్, ముస్లాపూర్, బహిరన్‌దిబ్బ తదితర గ్రామాల్లో ఎక్సైజ్ పోలీసుల ఆధ్వర్యంలో కట్టుకాల్వలపై ఈత మొక్కలను నాటారు. గోపాల్‌నాయక్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈత మొక్కలను నాటడంలో గీత కార్మికులు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందవచ్చునని సూచించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆయా గ్రామాల్లో మూడు వేల ఈత మొక్కలను నాటడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సీఐ గోపాల్‌నాయక్ వెంట ఎస్‌ఐలు యాదగిరి, ఆయా పార్టీల నాయకులు మాణయ్య, అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.



మాందాపూర్‌లో ఈత మొక్కను నాటుతున్న గోపాల్‌నాయక్

'మంత్రి హరీశ్‌రావుచే నేడు హనుమాన్ విగ్రహ ఆవిష్కరణ'

పెద్దశంకరంపేట: మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహాన్ని శనివారం మంత్రి హరీష్‌రావు ఆవిష్కరిస్తారని ఆలయ ధర్మకర్త విగ్రాం రామాగౌడ్ శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్, ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ రాములునాయక్, ఆందోల్ ఎమ్మెల్యే బాబుమోహన్, జడ్పీ ఛైర్మన్ రాజమణి, మాజీ ఉపముఖ్యమంత్రి రాజనర్సింహ, మాజీ ఎంపీ సురేశ్‌షెట్కార్, మాణిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, రంగంపేట మాధవానంద స్వామి, కొండాపూర్ పీఠాధిపతి సంగ్రాం మహరాజ్ హాజరవుతారన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని విగ్రాం రామాగౌడ్ కోరారు.

'మోడల్'లో స్పాట్ అడ్మిషన్లు

రేగోడు: తెలంగాణ మోడల్ పాఠశాల రేగోడులో మిగిలివున్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని ప్రిన్సిపాల్ మంజరి శుక్రవారం తెలిపారు. 9వ తరగతిలో రెండు, పదో తరగతిలో 8 సీట్లు, ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీగ్రూపుల్లో ఖాళీలున్నాయని, ఈ నెల 23 వరకు అడ్మిషన్లు పొందాలన్నారు.

పాముకాటుతో విద్యార్థి మృతి

రేగోడు: పాముకాటుతో విద్యార్థి మృతిచెందిన సంఘటన మండలంలోని సిందోల్ గ్రామంలో శుక్రవారం జరిగింది. ఆ గ్రామానికి చెందిన మంగళి శంకర్(15)కు శుక్రవారం తెల్లవారుజామున నిద్రలోనే నోటి నుంచి నురుగులు రావడంతో కుటుంబీకులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందాడని వైద్యులు తెలిపారు. శంకర్ టిం.లింగంపల్లిలో 9వ తరగతి చదువుతున్నాడు. మంగళి లక్ష్మన్, భూమమ్మ, దంపతులకు అతనొక్కడే కుమారుడు.

స్త్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

• మేనేజర్ అనంతకిషోర్

పెద్దశంకరంపేట: మహిళలు ఐకేపీ సంఘాల ద్వారా స్త్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి జిల్లా స్త్రీనిధి మేనేజర్ అనంతకిషోర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఐకేపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. ఐకేపీ మహిళా సంఘం సభ్యులకు లక్ష రూపాయల మేర రుణాలు మంజూరు చేస్తామని, మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వధ్యేయమన్నారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం గోపాల్, సీసీలు శేఖర్‌రాం, మాణిక్యం, మోహన్ పాల్గొన్నారు. అనంతరం చీలపల్లిలో మొక్కలను పంపిణీ చేశారు.

'పిల్లలకు రుబెల్లా టీకా వేయించాలి'

రేగోడు: తట్టు, రుబెల్లా వ్యాధులను తరిమికొట్టాలని వైద్యాధికారి శ్వేతప్రియ అన్నారు. శుక్రవారం రేగోడు మండలం టి.లింగంపల్లి పాఠశాలలో తట్టు, రుబెల్లా వ్యాక్సిన్‌ను విద్యార్థులకు ఇచ్చారు. ఈ వ్యాధులను పూర్తిగా నిర్మూలించేందుకే ఈ వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రేగోడు ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ మైసమ్మ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వినోద్‌కుమార్, హెచ్‌ఎం సంజీవరెడ్డి ఉన్నారు.

ఎట్టకేలకు తీరనున్న రిజిస్ట్రేషన్ ఇక్కట్లు

● త్వరలో చిలప్‌చేడ్ ప్రజలు నర్సాపూర్‌లోనే రిజిస్ట్రేషన్లు చేసుకునే అవకాశం ● ఆ మేరకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రయత్నం

నర్సాపూర్: నియోజకవర్గంలోని చిలప్‌చెడ్ మండల ప్రజలు తమ భూముల క్రయవిక్రయాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు ప్రస్తుతం తూప్రాన్‌లో కొనసాగుతుండటంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై ఆంధ్రజ్యోతిలో ప్రత్యేక కథనం కూడా వచ్చిన విషయం తెలిసిందే. కేవలం 20కిలోమీటర్ల దూరంలో సొంత నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్‌లో రిజిస్ట్రేషన్ కార్యాలయం ఉన్నా మండలాల పునర్విభజన సమయంలో ఉన్నతాధికారుల అనాలోచిత నిర్ణయంతో ఎక్కడో 60కిలోమీటర్ల దూరంలో ఉన్న తూప్రాన్ సబ్‌రిజిస్ట్రేషన్ పరిధిలోకి చిలప్‌చెడ్ మండలాన్ని కలిపారు. దీంతో ఆ మండల ప్రజలు అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కూడా సీరియస్‌గా తీసుకుని



నర్సాపూర్‌లోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం

చిలప్‌చెడ్ భూముల రిజిస్ట్రేషన్ నర్సాపూర్‌లో చేసేవిధంగా ఉన్నతాధికారుల ద్వారా తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగా వారం పది రోజులల్లో తూప్రాన్ నుంచి నర్సాపూర్ పరిధిలోకి చిలప్‌చెడ్ మండల రిజిస్ట్రేషన్ ప్రక్రియ రానున్నట్లు స్వయంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రకటించారు. దీంతో ఆ మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం తూప్రాన్ వెళ్లాలంటే చిలప్‌చెడ్ మండల ప్రజలు ఎంతో వ్యయ ప్రయాసాలతో వెళ్లాల్సి వస్తోంది. పైగా చిలప్‌చెడ్ నుంచి నర్సాపూర్ వచ్చి మళ్లీ తూప్రాన్‌కు వెళ్లాలంటే మూడు నాల్గు బస్సులు మారాల్సి ఉంటుంది. సొంత నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్‌లో కాదని ఏ మాత్రం సంబంధం లేని తూప్రాన్‌లో చిలప్‌చెడ్‌ను కలపడం పట్ల సర్వత్రా విమర్శలు వచ్చాయి. ఏదిఏమైనా ఎమ్మెల్యే కృషి ఫలితంగా చిలప్‌చెడ్ మండల ప్రజల కష్టాలు త్వరలో తీరనుండటం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

100% మరుగుదొడ్లను నిర్మించాలి

● ఎంపీడీవో సత్యనారాయణ

కౌడిపల్లి: అన్ని గ్రామాల్లో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని ఎంపీడీవో సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని 17 పంచాయతీల్లో నూటికి నూరు శాతం మరుగుదొడ్లు నిర్మించుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 80శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. మరో 20శాతం పూర్తి చేసేందుకు ప్రజాప్రతినిధులు, గ్రామ కార్యదర్శులు కృషి చేయాలన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులందరికీ సకాలంలో బిల్లులు చెల్లించే విధంగా గ్రామ కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలన్నారు. నిర్మించుకోబోయే లబ్ధిదారులందరికీ రికార్డులు తయారు చేసి బిల్లులు చెల్లించాలన్నారు. సంపూర్ణ పారిశుధ్యం వందశాతం పూర్తి చేసే దశలో ఉన్న ఐదు గ్రామ పంచాయతీల్లో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు.

ఈ-పాస్‌తోనే రేషన్ సరుకులు పంపిణీ

● ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీశైలం

కౌడిపల్లి: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఈ-పాస్ మిషన్ల ద్వారానే రేషన్ సరుకులను కొనుగోలు చేయాలని ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీశైలం పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రేషన్ సరఫరాలో జరుగుతున్న అవకతవకలను నియంత్రించేందుకే ప్రభుత్వం ఈ-పాస్ మిషన్లు ఏర్పాటు చేసిందన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో రేషన్ డీలర్లు ఈ-పాస్ మిషన్ల ద్వారానే రేషన్ సరుకులను పంపిణీ చేయాలన్నారు. రేషన్ డీలర్లు ఎలాంటి అవకతవకలు చేసినా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలన్నారు. రేషన్ లబ్ధిదారులు ఖచ్చితంగా ఈ-పాస్ మిషన్ల ద్వారానే సరుకులను కొనుగోలు చేయాలన్నారు. రేషన్ సరుకుల స్టాకు వివరాలను మండల తహసీల్దార్ కార్యాలయానికి డీలర్లు చేరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వోలు మల్లేశం, వెంకటస్వామి, యాదగిరి, మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్థాయి రెవెన్యూ సిబ్బందిని వ్యవసాయ శాఖలో విలీనం చేయొద్దు

● తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన వీఆర్‌వోలు, గ్రామసేవకులు

శివ్వంపేట: రెవెన్యూ గ్రామస్థాయి సిబ్బందిని వ్యవసాయ శాఖలో విలీనం చేసే చర్యలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎ.మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వీఆర్‌వోలు, గ్రామసేవకులు తహసీల్దార్ యునూస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్‌వోలు, గ్రామసేవకులు మాట్లాడుతూ తాము అనేక సంవత్సరాల నుంచి రెవెన్యూ శాఖలో పని చేస్తున్నామని, గ్రామీణ స్థాయి నుంచి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తున్నామన్నారు. అన్ని శాఖల పనులను కూడా తామే చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం రెవెన్యూ శాఖను వ్యవసాయ శాఖలోకి విలీనం చేస్తామన్న చర్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహేందర్‌రెడ్డి, వీఆర్‌వోలు బాబు, డాకయ్య, వీఆర్ఏలు సత్యనారాయణ, వెంకటేశ్, శ్యామ్ ఉన్నారు.

'సోమక్కపేట్'లో చిన్నారులకు రుబెల్లా వ్యాక్సిన్

చిలప్‌చెడ్: మండలంలోని సోమక్కపేట్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రుబెల్లా టీకాల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ మర్తా మాట్లాడుతూ గ్రామంలోని తొమ్మిది నుంచి 15సంవత్సరాల లోపు పిల్లలకు రుబెల్లా టీకాలను వేసినట్టు చెప్పారు. ఈ వ్యాక్సిన్‌ను పల్లలందరికి తప్పకుండా వేయించాలని, దీని ద్వారా తట్టు, రుబెల్లా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు అనిత, శ్రీలత, పెంటమ్మ, పద్మావతి, పారమ్మ, పద్మ, ఆశ వర్కర్ సుజాత, అంగన్‌వాడీ టీచర్ సిద్దమ్మ తదితరులు పాల్గొన్నారు.

'వేణుగోపాలస్వామి ఆలయ భూమి కౌలు వాటా చెల్లించాలి'

శివ్వంపేట: మండలంలోని దొంతి వేణుగోపాలస్వామి ఆలయానికి సంబంధించిన భూముల కౌలు రైతులతో శుక్రవారం రాష్ట్ర దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణప్రసాద్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేణుగోపాలస్వామి ఆలయానికి సంబంధించిన భూముల కౌలు రైతులు క్రమం తప్పకుండా కౌలు వాటా చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సార శ్రీనివాస్, అసిస్టెంట్ శ్రీనివాస్‌చారి, రైతులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలం

● సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం

నర్సాపూర్: ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం విమర్శించారు. శుక్రవారం నర్సాపూర్‌లో సీపీఎం కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్‌లోని సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. నర్సాపూర్‌లో ఆర్టీసీ డిపో లేకపోవడం వల్ల ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో రవాణా మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ నర్సాపూర్‌లో డిపో కోసం శంకుస్థాపన చేసినా అది ఇంత వరకు అమలుకు నోచుకోలేదన్నారు. ప్రతి శుక్రవారం నర్సాపూర్‌లో నిర్వహించే సంతకు ప్రత్యేకంగా స్థలం లేకపోవడంతో రోడ్డుపై నిర్వహిస్తున్నారని ఈ విషయమై ఎన్నిమార్లు విన్నవించిన ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. పీజీ కళాశాలకు వెంటనే స్థలం కేటాయించాలని, ఎన్ని



సీపీఎం కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం

కల్లో ఇచ్చిన హామీ మేరకు దళితులకు మూడు ఎకరాల భూమిని పంపిణీ చేయాలన్నారు. అదేవిధంగా నర్సాపూర్‌లో డబుల్‌బెడ్రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా అర్హులైన నిరుపేదలను ఎంపిక చేయాలని మల్లేశం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు నాగరాజు, లక్ష్మీబాయి, పెంటయ్య, శేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ పాపన్నగౌడ్ జయంతి

నర్సాపూర్‌రూరల్: పట్టణంలోని రేణుక ఎల్లమ్మతల్లి ఆలయంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను గౌడసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం నాయకులు సర్దార్ పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్‌ఐ వెంకటరాజ్‌గౌడ్ కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు అశోక్‌గౌడ్, గౌడసంఘం నాయకులు ఆంజనేయులుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, విజయ్‌గౌడ్, నాగరాజుగౌడ్, రాకేష్‌గౌడ్, చంద్రయ్యగౌడ్, రామకృష్ణగౌడ్, సురేశ్‌గౌడ్, ఆంజనేయులుగౌడ్, గోపిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కౌడిపల్లిలో

కౌడిపల్లి: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సర్వాయి పాపన్న 367వ జయంతి సందర్భంగా కౌడిపల్లి మండల కేంద్రంతో పాటు తిమ్మాపూర్, అంతారం, సలావత్‌పూర్, వెల్మకన్న, కంచన్‌పల్లి, మహ్మద్‌నగర్ తదితర గ్రామాల్లో సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని రామాలయం వద్ద



సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి గౌడజన హక్కుల నాయకులు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడజన హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం దుర్గాగౌడ్, కౌడిపల్లి గీత కార్మిక సంఘం అధ్యక్షుడు వీరాగౌడ్, నాయకులు లక్ష్మీనారాయణగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణాగౌడ్, ప్రమోద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'హరితహారం' పై అవగాహన

చిలప్‌చెడ్: మండలంలోని అజ్జమర్రి, బండపోతుగల్ గ్రామాల్లో శుక్రవారం తెలంగాణ సంస్కృతిక కళాకారులు హరితహారంపై కళా ప్రదర్శన నిర్వహించారు. కళాజాత బృందం వారు వృక్షాల ఆవశ్యకతను పాటలు, నృత్యాల రూపంలో తెలియజేశారు. ప్రస్తుతం నాటుతున్న మొక్కలు భవిష్యత్తులో మహా వృక్షాలుగా మారి మానవాళికి ఎంతో మేలు చేస్తాయన్నారు. వృక్షాలు ఉంటేనే సంవృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండుతాయన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతిక సారధి కళాకారులు శేఖర్, రవీందర్, మదన్, నాగరాజు, మాధవి, శ్రీను, సాయిలు, సర్పంచులు నగేశ్, విఠల్, ప్రధానోపాధ్యాయులు నరేశ్, రాంచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు రజిత, విజయ్, వెంకటరమణ, ఉదయ్‌కాంత్, స్వప్న, అంగన్‌వాడీ టీచర్ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఈత మొక్కలను నాటిన ఎక్సైజ్ సిబ్బంది

చిలప్‌చెడ్: మండలంలోని సోమక్కపేట్ గ్రామంలో శుక్రవారం ఎక్సైజ్ సిబ్బంది ఆధ్వర్యంలో 2వేల ఈత మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిబ్బంది చెన్నాగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమంలో భాగంగా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామగ్రామాన ఈత మొక్కలను నాటుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గౌడసంఘం సభ్యులు శరభాగౌడ్, రాజాగౌడ్, శ్రీకాంత్‌గౌడ్, యాదాగౌడ్, శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

శివ్వంపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శివ్వంపేటకు చెందిన గాజుల రవి, మమత కూతురు వరలక్ష్మి జ్ఞాపకార్థం వంద మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. అదేవిధంగా కళాశాలలో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ్య, లెక్చరర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్‌ఐ జన్మదిన వేడుకలు

నర్సాపూర్‌రూరల్: పట్టణ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఎస్‌ఐ వెంకటరాజ్‌గౌడ్ జన్మదినం సందర్భంగా వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు కేక్‌ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు అశోక్‌గౌడ్, భిక్షపతి, మల్లేశంయాదవ్‌తో పాటు వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వెంకటేశ్వర టాకీస్
లై


కలాన్‌శెట్టిపల్లిలో మరుగుదొడ్ల నిర్మాణాలకు భూమి పూజ చేస్తున్న ఎంపీడీవో కృష్ణన్

పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం

• ఎంపీడీవో కృష్ణన్

వెల్దుర్తి: పాఠశాలలో పరిశుభ్రత పాటించేందుకు మరుగుదొడ్ల నిర్మాణాలు చేపడుతున్నామని వెల్దుర్తి ఎంపీడీవో కృష్ణన్ తెలిపారు. శుక్రవారం మండలంలోని కలాన్‌శెట్టిపల్లి ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. విద్యార్థులు బహిరంగ మల మూత్ర విసర్జన చేయకుండా పారిశుధ్య నిర్మూలన కోసం మరిన్ని మరుగుదొడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. అలాగే గ్రామంలో జరుగుతున్న వైకుంఠ ధామం నిర్మాణం పనులను కూడా ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో శ్రావణ శుక్రవారం పూజలు

చేగుంట: శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. శ్రావణ మాసంలో చివరి శుక్రవారాన్ని పురస్కరించుకొని మహిళలు తమ ఇళ్లలో లక్ష్మీ వ్రతాన్ని ఆచరించారు. ఈ సందర్భంగా అమ్మవారి అలంకరించి కలషాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు వాయనాలు ఇచ్చారు.

కృష్ణవేణి పాఠశాలలో సరస్వతీ పూజ

చేగుంట: మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో శుక్రవారం సరస్వతీ మాత పూజను ఘనంగా నిర్వహించారు. కృష్ణవేణి పాఠశాల ప్రిన్సిపాల్ లింగమూర్తి ఆధ్వర్యంలో పాఠశాలలో శ్రావణ మాసం సందర్భంగా లక్ష్మీ పూజతో పాటు చదువులు తల్లి సరస్వతీ మాత పూజలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చదువులో విద్యార్థులందరినీ ముందుకు వెళ్లేలా ఆశీర్వదించాలని అమ్మవారిని పూజించారు.

ఘనంగా పెద్దమ్మ జాతర ఉత్సవాలు

వెల్దుర్తి: మండలంలోని యశ్వంత్‌రావుపేట గ్రామ శివారులో నిర్మించిన పెద్దమ్మతల్లి ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఆలయ వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు, ఒడి బియ్యాల సమర్పణ, హోమం కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి బోనాల ఊరేగింపు, కల్యాణోత్సవం, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రెండు రోజుల పాటే నిర్వహించే ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా శబరిమాత ఆలయ వార్షికోత్సవం

నార్సింగి (చేగుంట): మండల కేంద్రమైన నార్సింగిలోని శబరిమాత ఆలయ 11వ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శబరిమాత ఆలయ పూజారి సంగమేశ్వర్ పంతులు ఆధ్వర్యంలో అభిషేకం, పూర్ణాహుతి, గణపతి పూజ, హోమం కార్యక్రమాలను నిర్వహించారు. శబరిమాత ఆలయం నిర్మించి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. హాజరైన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.


శబరిమాత ఆలయంలో హోమం నిర్వహిస్తున్న పూజారులు

‘ట్యాంక్‌బండ్‌పై పాపన్న విగ్రహం పెట్టాలి’

తూప్రాన్‌రూరల్: పీడిత ప్రజల ఆశాజ్యోతి, బహుజన తొలి విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 367వ జయంతి వేడుకలను శుక్రవారం తూప్రాన్ మండలంలో ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘాలు, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ జయంతి వేడుకలను నిర్వహించారు. తూప్రాన్‌లోని వినాయకనగర్‌లో గౌడ సంఘం, బీసీ సంఘం ప్రతినిధులు పాపన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. గౌడజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి బాల్‌రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొగల్ పాలకుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన దళిత బహుజన విప్లవకారుడని కొనియాడారు. గౌడ వృత్తి నిర్మూలనకు ప్రభుత్వం చేస్తున్న విధానాలను ఉద్యమాల ద్వారా ఎదుర్కొనేందుకు గౌడ కులస్తులందరు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నీరా పరిశ్రమలను ఏర్పాటు చేయాలని, గౌడ సంఘాలకు ఈత వనాల పెంపుకు 10ఎకరాల భూమిని కేటాయించాలని, పేద గీత కార్మికులకు మూడెకరాల భూమిని, డబుల్‌బెడ్రూం ఇళ్లను మంజూరు చేయాలని బాల్‌రాజ్‌గౌడ్ డిమాండ్ చేశారు. జయంతి వేడుకల్లో బీసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున్‌గౌడ్, అశోక్ గౌడ్, గడ్డం ప్రశాంత్, లక్ష్మీనారాయణగౌడ్, శ్రీనివాస్ గౌడ్, మహేశ్‌గౌడ్ తదితరులున్నారు.


వెల్దుర్తిలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటం వద్ద నివాళులరిస్తున్న గౌడ సంఘం నాయకులు

వెల్దుర్తిలో

వెల్దుర్తి: బడుగు వర్గాల ఆశాజీవి సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ప్రతిష్ఠించాలని గౌడ యువజన సంఘం జిల్లా నాయకుడు మేల నాగరాజుగౌడ్ తెలిపారు. శుక్రవారం వెల్దుర్తిలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో సర్దార్ సర్వాయి పాపన్న 367 జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1650 ఆగస్టు 18న వరంగల్ జిల్లాలో సామాన్య కుటుంబంలో జన్మించిన పాపన్న అనగారిన వర్గాల అభివృద్ధి కోసం పోరాటాలు చేసిన ధీరుడని, శ్రమ దోపిడీ, అణిచివేతపై ఉద్యమించిన ధైర్యశాలి అని కొనియాడారు. ప్రభుత్వం పాపన్న జయంతిని అధికారింగా నిర్వహించాలని, గౌడ కులస్తుల అభ్యున్నతి కోసం రూ.5వేల కోట్లు కేటాయించాలన్నారు. సభ్యత్వం, రేషన్‌కార్డు ఉన్న గౌడ కులస్తులకు ఎలాంటి నిబంధనలకు లేకుండా రూ.3వేల పింఛన్ ఇవ్వాలని, నిరుపేద గీత కార్మికులకు మూడెకరాల భూమి, అర్హులైన గీత కార్మికులందరికీ డబుల్ బెడ్రూం మంజూరు చేయాలని కోరారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

తూప్రాన్‌రూరల్: ఇంటి పరసరాలను శుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి వ్యాధులు రావని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత సమస్యలతో పాటు సామాజిక సమస్యలను పరిష్కరించుకునే విధంగా చైతన్యం కావాలని తూప్రాన్ ఎంపీడీవో శ్రీనివాసరావు మహిళలకు సూచించారు. శుక్రవారం మండలంలోని మల్కాపూర్ గ్రామంలో మహిళలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి వారికి పరసరాల పరిశుభ్రత, తాగునీరు పొదుపు, సేంద్రియ ఎరువుల వాడకం, పండ్ల చెట్ల పెంపకాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. తాము నివసించే ఇంటి పరసరాల్లో చెత్త, గడ్డిలేకుండా చూసుకోవాలని, పండ్ల మొక్కలను శ్రద్ధతో పెంచాలని సూచించారు. గోదావరీ తాగునీళ్లను వృథా చేయొద్దన్నారు. వ్యవసాయసాగులో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులను ఉపయోగించి పంటలు పండించడం అలవాటు చేసుకోవాలన్నారు. మల్కాపూర్ ప్రజలు అన్ని అంశాల్లో ఆదర్శప్రాయం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ రాఘవరావు, ఐకేపీ మహిళా సభ్యులు, యువకులు పాల్గొన్నారు.


పరసరాల శుభ్రతపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న తూప్రాన్ ఎంపీడీవో శ్రీనివాసరావు

గ్రామాల్లో రుబెల్లా టీకాల పంపిణి

వెల్దుర్తి: తట్టువ్యాధి నివారణకు ప్రభుత్వం ఆదేశానుసారం గ్రామగ్రామాన వైద్య సిబ్బంది టీకాలను పంపిణీ చేస్తున్నారు. శుక్రవారం మండలంలోని ధర్మారం, మంగళపర్తి, అందుగులపల్లి, మాణెపల్లి గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు 9నెలల నుంచి 15 సంవత్సరాల విద్యార్థులకు టీకాలను వేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ టీకాలు పంపిణీ చేస్తున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుంచి 25వ తేదీ వరకు టీకాలు వేస్తున్నందున ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు. చిన్నవయసులో ఉన్న వారికి రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటున్నందున రోగాల భారిన పడే అవకాశం ఉందని ముందస్తుగా టీకాలు పంపిణీ చేస్తున్న డాక్టర్ శైలజ తెలిపారు.


ధర్మారంలో రుబెల్లా టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

‘తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి’


తూప్రాన్ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు


తూప్రాన్: ముఖ్యమంత్రి కేసీఆర్ సెప్టెంబర్ 17ను ‘తెలంగాణ విమోచన దినం’గా ప్రకటించి అధికారికంగా నిర్వహించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం తూప్రాన్ తహసీల్దారు గంగాధర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. 50ఏళ్లుగా పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినంగా అధికారికంగా నిర్వహించాలని కోరారు. గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాడి, ప్రభుత్వం ఏర్పాటైనందున అధికారిక కార్యక్రమంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు సాయిబాబాగౌడ్, దుర్గరాజ్ యాదవ్, తాటి విఠల్, యాదగిరి, పార్టీ మండలాధ్యక్షుడు మహేష్‌గౌడ్, జానకీరాంగౌడ్ పాల్గొనారు.

చిన్నారిలాగానే వికసిస్తోంది ఈ పువ్వు



పంపిన వారు : శ్రీవాత్సవ తిగుళ్ల,
చేర్యాల మండలం, సిద్దిపేట జిల్లా

కమ్ముకుంటున్న మబ్బుల చాటున జింక



పంపిన వారు : శ్రీపద్ తిగుళ్ల, తొమ్మిదో తరగతి,
చేర్యాల మండలం, సిద్దిపేట జిల్లా


పల్లెలోని పకృతి అందం





పంపిన వారు : అనంతవరం సిద్దిరామప్ప,
గుండారెడ్డిపల్లి గ్రామం, కోహెడ మండలం, సిద్దిపేట జిల్లా

ఆలయం సూర్య కిరణాల తోరణం





పంపిన వారు : రాజశేఖర్‌రెడ్డి, రామాయంపేట, మెదక్ జిల్లా

నాకిదే డబుల్ బెడ్రూం



పంపిన వారు : తాటికొండ సిద్ధు, నార్సింగి


పొంగిపొర్లుతున్న ఆనందం



పంపిన వారు : సంతోష్ కుమార్,
దోసపల్లి గ్రామం, మానూర్ మండలం, సంగారెడ్డి జిల్లా



ఆకాశం.. నీరు ఏకమవుతున్నట్టుగా..




రోడ్డుకు పచ్చని పందిరి



పంపిన వారు : భార్గవ్ తిగుళ్ల, నేరెడ్‌మెట్

సంధ్యాసమయాన.. నడిసంద్రంలా



పంపిన వారు : నవీన్‌కుమార్, సిద్దిపేట

భాషకు అందని భావం ఫొటో

ఒక ఛాయా చిత్రం కోటి భావాల కదలిక. ఒక అంశంపై వందల పేజీల్లో.. వేల అనుభూతులతో వర్ణించినా కలగని అనుభూతి ఒక ఫొటోతో ఆవిష్కరించవచ్చు. ఫొటోగ్రాఫర్‌కు ఓ మంచి దృశ్యాన్ని క్లిక్‌మన్పిచడంలో కలిగే ఆనందం మరెందులోనూ ఉండదు. అలాంటి జ్ఞాపకాలను పదిలపరిచే ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా 'ఫొటో మీది.. వేదిక మనది' అంటూ ఆంధ్రజ్యోతి నిర్వహించిన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. అబ్బురపరిచే, ఔరా అనిపించే ఫొటోలను చాలామంది పంపారు. వాటిలో కొన్ని మీకోసం..





పంపిన వారు : మహిమల భాస్కర్‌రెడ్డి, భారతీనగర్, సిద్దిపేట


అపురూప దృశ్యాల నిత్యాన్వేషి మహేందర్






హుస్నాబాద్ మండలంలోని మడద గ్రామానికి చెందిన గుగ్గిళ్లపు మహేందర్ ఫొటోగ్రఫీలో రాణిస్తున్నాడు. జాతీయ స్థాయి ఛాయా చిత్ర పోటీల్లో బహుమతులు అందుకుంటు ప్రముఖులతో ప్రశంసలు పొందుతున్నాడు. 2011 జనవరిలో ఎకోస్ ఫొటో టూల్స్ వర్క్‌షాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఫొటో వర్క్‌షాపులో పాల్గొని ప్రథమ బహుమతిని అందుకున్నాడు. 2012లో హైదరాబాద్‌లో ఎకోస్ సెకండ్ లెవెల్ ఫొటోగ్రఫీ వర్క్‌షాప్ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రోత్సాహక బహుమతిని అందుకున్నారు. **- హుస్నాబాద్**

సంధ్యా సమయాన భానుడి నిష్క్రమణ



రేపటి వెలుగు కోసం నేడు మబ్బుల్లోకి వెళ్తున్న సూర్యుడు - వెల్దుర్తి

సాయంకాలం.. పట్టణ చిత్రం



పంపిన వారు : జి. చంద్రశేఖర్, జహీరాబాద్, సంగారెడ్డి జిల్లా

ఎండలోనైనా నా నీడ నా వెంటే




తమ్ముడి కోసం హేమంత్ తీసిన ఫొటో



పంపిన వారు : హేమంత్,
గంధారిపల్లి గ్రామం, పాపన్నపేట మండలం, మెదక్ జిల్లా

భానుడి సాక్షిగా చెరువు ఎర్రబడింది




పంపిన వారు : శ్రీరామ్ ప్రశాంత్, గజ్వేల్, సిద్దిపేట జిల్లా

లక్ష దీపాల వెలుగు




పంపిన వారు : దిడ్డి రాధాకృష్ణ, మసాయిపేట గ్రామం, వెల్దుర్తి
మండలం, మెదక్ జిల్లా

ఊరిలో ఆనాటి జ్ఞాపకం



పంపిన వారు : జలీల్‌రుస్తుం, తడ్కల్
గ్రామం, కంగ్టి మండలం, సంగారెడ్డి

బతుకు చిత్రం



బతుకుదెరువు కోసం నెత్తిపై రాళ్లు..
పెట్టుకుని చంకలో పాపను పట్టుకుని
వీధుల్లో తిరుగుతున్న మహిళ

అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?

మెంటల్ ఎబిలిటి



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

(1 - 5): ఒక కోడ్ భాషలో NATIONALను 86523867 గాను, VOLUME ను 937401 గాను రాశారు. ఈ కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

1. 'LIMIT' కు సరైన కోడ్?
ఎ) 27052 బి) 72025 సి) 52702 డి) ఏదీకాదు

2. 'ATTENTION' కు సరైన కోడ్?
ఎ) 655185238 బి) 618555832
సి) 688532551 డి) ఏదీకాదు

3. 'LOVE' కు సరైన కోడ్?
ఎ) 1379 బి) 3179 సి) 7391 డి) ఏదీకాదు

4. 'UNIT' కు సరైన కోడ్?
ఎ) 4825 బి) 2458 సి) 8542 డి) ఏదీకాదు

5. MOVE కు సరైన కోడ్?
ఎ) 0391 బి) 3190 సి) 1903 డి) ఏదీకాదు

6. 4, 22, 108, 430, 1288, ------------
ఎ) 2579 బి) 2574 సి) 2457 డి) 2547


7. 8, 3, 2, 3, 10, --------
ఎ) 56 బి) 64 సి) 49 డి) 96

8. 10, 9, 20, 57, 232, ----------
ఎ) 1155 బి) 1165 సి) 1175 డి) 1150

9. 85, 40, 69, 54, 72, 14, 56, ----------
ఎ) 40 బి) 48 సి) 86 డి) 30

10. 13, 18, 31, 49, 80, --------
ఎ) 192 బి) 129 సి) 921 డి) 219

11. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 12 బి) 13 సి) 15 డి) 10

12. a - c - cb - ab - cab - ba - ca -
ఎ) bacacbc బి) aabbccc
సి) caabbcc డి) ఏదీకాదు

13. a - c - bc - acda - da - ca - cd
ఎ) dbbdbb బి) bddbbb
సి) bbdbbd డి) ఏదీకాదు

14. UZ, OR, IL, EH, -------
ఎ) AF బి) FA సి) EB డి) BE

15. AAZ, BDX, DIT, HPN, -----------
ఎ) PFY బి) YPF సి) PYF డి) FYP

16. క్యాలెండర్: తేదీలు :: నిఘంటువు: --------
ఎ) అర్థాలు బి) పదాలు సి) వాక్యాలు డి) ఏదీకాదు

17. రెస్టారెంట్ : మెను :: లైబ్రరి : ---------
ఎ) పుస్తకాలు బి) చదువు సి) కేటలాగ్ డి) ఏదీకాదు

(18 - 20) - భిన్నమైనదాన్ని తెలపండి

18. ఎ) తేయాకు బి) పొగాకు సి) చెరకు డి) జొన్న

19. ఎ) 196 బి) 144 సి) 64 డి) 36

20. ఎ) KBPY బి) NRMJ సి) JDQW డి) HTSG

21. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అరవింద్ ఇలా అంటున్నాడు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కూతురి భర్త భార్యకు ఏకైక సోదరుడి భార్య భర్త' అయితే అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) మేనమామ
సి) తండ్రి డి) కుమారుడు

22. పార్కుకి వెళుతున్న వ్యక్తిని చూపిస్తూ అమృత్ ఇలా అంటున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక అల్లుడి భార్య సోదరుని తల్లికి భర్త' అయితే పార్కుకి వెళుతున్న వ్యక్తికి అమృత్ ఏమవుతాడు?
ఎ) మనవడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

(23 - 25): A, B లు సోదరులు. A, C లు వివాహిత జంట. B తల్లి M. C కుమారుడు K. A, B ల సోదరి Q. Z భార్య Q. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

23. A కి Z ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) కుమారుడు
సి) బావ డి) మేనమామ

24. Q కి K ఏమవుతారు?
ఎ) కుమారుడు బి) అల్లుడు
సి) సోదరుడు డి) మేనల్లుడు

25. M కి C ఏమవుతారు?
ఎ) కుమార్తె బి) కోడలు సి) మేనకోడలు డి) వదిన

26. సూర్యోదయం తరవాత వివేక్ ఒక స్తంభాన్ని చూస్తూ నిలబడ్డాడు. స్తంభం నీడ వివేక్‌కు ఎడమవైపున ఉంది. అయితే వివేక్ ఏ దిశను చూస్తూ నిలబడ్డాడు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) ఏదీకాదు

27. ఉదయం సూర్యునివైపుగా అచ్యుత్ నడకకు బయలుదేరాడు. కొంత దూరం తరవాత ఎడమవైపునకు తిరిగి నడిచాడు. మరల ఎడమవైపునకు తిరిగి నడుస్తున్నాడు. అయితే అచ్యుత్ చివరగా ఏ దిశలో నడుస్తున్నాడు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) తూర్పు


28. వినోద్, వివేక్, విక్రమ్, విశాల్ క్యారమ్స్ ఆడుతున్నారు. వినోద్, విక్రమ్‌లు భాగస్వాములు. విక్రమ్ తూర్పునకు ముఖంతో ఉన్నాడు. విశాల్ దక్షిణానికి ముఖంతో ఉన్నాడనుకొంటే పడమరకు ముఖంతో ఉన్న వ్యక్తి?
ఎ) వినోద్ బి) వివేక్ సి) విశాల్ డి) ఎవరూకాదు

29. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?

5	9	17
32	63	125
86	171	?


ఎ) 346 బి) 348 సి) 341 డి) 382

30. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి



ఎ) 61 బి) 84 సి) 38 డి) 64

(31-35)



పై రేఖాచిత్రాన్ని ఆధారంగా చేసుకొని కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. గాయకులు, క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) K బి) I సి) E డి) B

32. గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) F డి) E

33. క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) L బి) H సి) D డి) K


34. గాయకులైన విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) C బి) A సి) K డి) J

35. కేవలం గాయకులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) I డి) A

36. P అంటే x. Q అంటే ÷. R అంటే - . S అంటే +. అయితే 4P36Q3R752 విలువను తెలపండి?
ఎ) 48 బి) 43 సి) 52 డి) 54

37. A అంటే +. B అంటే x. C అంటే -. D అంటే ÷ అయితే 40D8A3B7C5 విలువను తెలపండి
ఎ) 21 బి) 26 సి) 24 డి) 23

38.



పై డయాగ్రం ఆధారంగా ఎడమవైపున ఉన్న పాచికకు అడుగు ముఖభాగంలో ఉండే అక్షరం?
ఎ) C బి) A సి) E డి) F

39. FRIENDSHIP పదంలో మొదటి అక్షరం ఆరో స్థానంలోకి, ఆరో అక్షరం మొదటి స్థానంలోకి, రెండో అక్షరం ఏడో స్థానంలోకి, ఏడో అక్షరం రెండో స్థానంలోకి, ఇలా పదంలోని అక్షరాలన్నీ మారాయి. మారిన తరవాత ఏర్పడిన నూతన పదంలో కుడి నుంచి అయిదో అక్షరానికి గల మూడో ఎడమ అక్షరం?
ఎ) H బి) N సి) R డి) F

40. ప్రస్తుతం అనుపమ్ వయసు కంటే అతని తండ్రి వయసు నాలుగు రెట్లు. అయిదేళ్ల తరవాత అతని తండ్రి వయసు అనుపమ్ వయసు కంటే మూడు రెట్లు అయితే ప్రస్తుతం అనుపమ్ తండ్రి వయసు?
ఎ) 40 బి) 30 సి) 35 డి) 45

41. లీపు సంవత్సరంలో జనవరి నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల?
ఎ) మార్చి బి) జూన్ సి) ఏప్రిల్ డి) జూలై

42. పాట్నాకు ప్రతి 80 నిలకు ఒక రైలు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాత రైలు గం.10.15లకు అని చెప్పారు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పారు?
ఎ) గం.9.10ని బి) గం.10.20ని
సి) గం.9.30ని డి) ఏదీకాదు

43. కింది సిరీస్‌లో ముందు సరి సంఖ్య ఉండి తరవాత బేసి సంఖ్య గల సరిసంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏదీకాదు

44. ఈ రోజు ఆగస్టు 15 గురువారం. కిందటి ఏడాది లీపు సంవత్సరం అయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) సోమవారం బి) ఆదివారం
సి) శనివారం డి) ఏదీకాదు

సమాధానాలు

1) బి	7) సి	13) బి	21) సి	29) సి	37) ఎ
2) ఎ	8) ఎ	14) ఎ	22) ఎ	30) ఎ	38) డి
3) సి	9) డి	15) సి	23) సి	31) బి	39) ఎ
4) ఎ	10) బి	16) బి	24) డి	32) డి	40) ఎ
5) ఎ	11) బి	17) సి	25) బి	33) ఎ	41) సి
6) బి	12) ఎ	18) డి	26) ఎ	34) సి	42) ఎ
		19) సి	27) సి	35) డి	43) సి
		20) బి	28) ఎ	36) బి	44) బి

ఉద్యోగాలు

ఐఆర్‌డిఏఐ

హైదరాబాద్‌లోని ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్‌డిఏఐ)- **అసిస్టెంట్ మేనేజర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీలు: **30**

విభాగాలవారీ ఖాళీలు: ఆక్చ్యూరియల్ 4, అకౌంట్స్ 4, లీగల్ 2, జనరల్ 20

అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు విభాగాన్ని అనుసరించి ఐఏఐ/ ఎసిఏ/ ఐసిడబ్ల్యుఏఐ/ ఎసిఎంఏ/ ఎసిఎస్/ సిఎఫ్ఏ/ ఎల్ఎల్‌బి పూర్తిచేసి ఉండాలి.

వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించకూడదు

ఎంపిక: ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్, ఫేజ్ 2 - డిస్క్రిప్టివ్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ ద్వారా

ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్: అక్టోబరు 4న

ఫేజ్ 1 ఎగ్జామ్ సెంటర్లు: విజయవాడ, హైదరాబాద్

ఫేజ్ 2 ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, న్యూఢిల్లీ

దరఖాస్తు ఫీజు: రూ.650(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.100)

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5

వెబ్‌సైట్: www.irdai.gov.in

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: **80**

ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10

ట్రైనింగ్ వ్యవధి: ఏడాది

వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి

అర్హత: అభ్యర్థులు పదోతరగతితో పాటు సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి

ఎంపిక: అకడమిక్ మెరిట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా ఆసక్తిగలవారు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 24

చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited, Kaiga site, Via Karwar, PO Kaiga ,Dt. Uttara Khand - 581400, Karnataka

వెబ్‌సైట్: www.npcil.nic.in

అడ్మిషన్స్

యుసిఇఒయు

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యుసిఇఒయు)- స్పాన్సర్డ్ కేటగిరీ కింద **ఎంఇ/ ఎంటెక్** ప్రోగ్రామ్స్‌లో ప్రవేశ ప్రక్రియను నిర్వహిస్తోంది.

ప్రవేశ ప్రక్రియ జరిగే తేదీ: ఆగస్టు 30

వెబ్‌సైట్: www.uceou.edu

ఇఫ్లూ

హైదరాబాద్‌లోని ద ఇంగ్లీష్ & ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ వారి స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ - **ఎమ్మే (ఇంగ్లీష్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది

కోర్సు వ్యవధి: రెండేళ్లు

అర్హత: డిగ్రీ(ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా) పూర్తిచేసి ఉండాలి.

ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 31

వెబ్‌సైట్: www.efluniversity.ac.in

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?

1. తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) కార్డేట బి) అనెలిడా
సి) ఆర్థ్రోపొడా డి) మొలస్కా

2. ఈల్ అనేది ఒక ....
ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం

3. కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?
ఎ) ఎల్ఫీడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త

4. కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?
ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్

5. వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?
ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి

6. కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?
ఎ) నత్త బి) డేవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు

7. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.
1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు

8. పురుషుల్లో ఉండే ప్రొస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?
ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు

9. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?
ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3

10. 'బ్లూ బేబీ సిండ్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?
ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు

11. 'డౌన్స్ సిండ్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?
ఎ) 46 బి) 45 సి) 23 డి) 47

12. కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?
1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4

13. 'కానిబాల్స్' అంటే?
ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
బి) ఫలాలు తినే జంతువులు
సి) మలాన్ని తినే జంతువులు
డి) తమ వంటి జీవులను తినే జంతువులు

14. కింది వాటిలో జలచర క్షీరదం?
ఎ) డుడాంగ్ బి) డాల్ఫిన్
సి) తిమింగలం డి) పైవన్నీ

15. వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?
ఎ) ఎవిడిన్ బి) కెసిన్
సి) కెరాటిన్ డి) కెరోటిన్

16. కింది వాటిలో అవశేష అవయవం?
ఎ) జ్ఞానదంతం బి) రెటీనా
సి) ప్లీహం డి) క్లోమం

17. 'మస్క్యులర్ డిస్ట్రోఫి' దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) మెదడు బి) గుండె
సి) ఎముకలు డి) కండరాలు




ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

18. చేప ప్రధాన విసర్జక పదార్థం?
ఎ) అమ్మోనియ బి) యూరియ
సి) యూరికామ్లం డి) క్రియాటిన్

19. కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?
ఎ) వానపాము బి) స్పంజిక
సి) బద్దెపురుగు డి) అమీబా

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?
ఎ) కప్ప
బి) పాము
సి) ఏనుగు డి) చేప



21. చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?
ఎ) 1 బి) 2 సి) 3 డి) 4

22. ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?
ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ

23. కింది వాటిలో చేపల లక్షణం కానిది?
ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
సి) బ్రాంఖియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ

24. మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?
ఎ) ఫైలేరియ బి) మలేరియ
సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్

25. 'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?
ఎ) టైఫాయిడ్ బి) మలేరియ
సి) ఫైలేరియ డి) క్షయ

26. ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?
ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
సి) బినైన్, మాలిగ్నెంట్ డి) ఏదీకాదు

27. అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?
ఎ) 18.5 కంటే తక్కు బి) 18.5 నుంచి 24.9
సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ

28. కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?
ఎ) పెరిఫ్లూరల్ బి) పెరికార్డియల్
సి) సైనోవియల్ డి) మస్తిష్క మేరు ద్రవం

29. చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?
ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా

30. కింది వాటిలో ఎగిరే చేప ఏది?
ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్

31. పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 16 సి) 25 డి) 70

32. మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) మూత్రపిండం డి) ప్లీహం

33. సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?
ఎ) పీయూష బి) అధివృక్క
సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)

34. టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?
ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు

35. 'వెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
సి) కాలేయం డి) సిరలు

36. చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?
ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్

37. పాలలో ఉండే ప్రోటీన్ ఏది?
ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్

38. కింది వాటిని జతపరచండి.
1. కణ మేధస్సు ఎ. మైటోకాండ్రియ
2. కణ కొలిమి బి. కేంద్రకం
3. కణ భాండాగారం సి. రిక్తిక
4. కణ వంటశాల డి. హరితరేణువు
ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ

39. మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6

40. 'పెప్సిన్' అనేది ఒక ......
ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్

41. కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?
ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ

42. ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?
ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
సి) గబ్బిలం డి) డుడాంగ్

43. పాలలో లభించని పోషక పదార్థం?
ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ

44. హెర్పిస్ అనే వ్యాధిని కలుగజేసింది?
ఎ) బ్యాక్టీరియా బి) శిలీంధ్రం
సి) ప్రోటోజోవన్ డి) వైరస్

45. వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ....
ఎ) రేబీస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్

46. ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?
ఎ) విటమిన్-సి
బి) విటమిన్-ఇ
సి) విటమిన్-డి
డి) విటమిన్-ఎ



47. మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?
ఎ) విటమిన్-డి బి) విటమిన్-సి
సి) విటమిన్-కె డి) విటమిన్-ఎ

48. బటన్, మిల్కి, పాడిస్ట్రా అనేవి?
ఎ) పుట్టగొడుగు రకాలు బి) వరి రకాలు
సి) మామిడి రకాలు డి) అరటి రకాలు

49. కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?
ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ

50. పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?
ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
సి) ఒలేరికల్చర్ డి) సెరికల్చర్

సమాధానాలు

1) సి	9) డి	17) డి	25) ఎ	34) బి	43) సి
2) ఎ	10) బి	18) ఎ	26) ఎ	35) డి	44) డి
3) ఎ	11) డి	19) బి	27) సి	36) ఎ	45) బి
4) ఎ	12) డి	20) డి	28) సి	37) డి	46) ఎ
5) డి	13) డి	21) ఎ	29) డి	38) బి	47) బి
6) బి	14) డి	22) బి	30) బి	39) డి	48) ఎ
7) సి	15) సి	23) ఎ	31) ఎ	40) బి	49) బి
8) ఎ	16) ఎ	24) సి	32) ఎ	41) సి	50) డి
			33) సి	42) సి	

ఉద్యోగాలు

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - **మెరైన్ ఇంజనీర్స్** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **'జీఎంఇ'(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్స్**కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.
మొత్తం ఖాళీలు: 40
కోర్సు ఫీజు: రూ.4,50,000
క్యాంపస్: ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, పొవై, ముంబై
కోర్స్ ప్రారంభం: అక్టోబరు 1 నుంచి
అర్హత: ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.shipindia.com

ఇఎస్ఐసి

కోల్‌కతాలోని ఇఎస్ఐసి పీజీఐఎంఎస్‌ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 23
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
విభాగాలు: అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్, మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రి, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
వేదిక: ESIC - PGIMSR & MC, Joka, Kolkata
వెబ్‌సైట్: www.esic.nic.in

జిటిఆర్ఇ

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 152
- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 90
అర్హత: బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.4,984
- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 30
అర్హత: డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.3542
- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32
అర్హత: రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: ప్రభుత్వ నిబంధనల మేరకు
ఎంపిక: అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా

ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
చిరునామా: The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఇంటర్వ్యూలు: మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
వేదిక: Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
వెబ్‌సైట్: www.moil.nic.in

జంబ్లింగ్ వర్డ్స్

1. LBOD ▸..........
2. SGNI ▸..........
3. FTLI ▸..........
4. CPYO ▸..........

జంతర్‌మంతర్

1. విలయంద్యా ▸..........
2. వేశంమాస ▸..........
3. కాగారారం ▸..........
4. వాదేయంల ▸..........


చెప్పగలరా?


ఆదిలో ఉన్నా
కానీ మదిలో లేను
యుగంలో ఉన్నా
కానీ సగంలో లేను
నీవులో ఉన్నా కానీ నీరులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

సూక్తి

తెలియని విషయం గురించి మాట్లాడటం అంటే - నీ అవివేకాన్ని బయటపెట్టుకోవడమే!

చుక్కలు కలపండి







World Photography Day

సెన్సేషనల్ క్లిక్



ఇంటి పండుగైనా.. బంధువుల ఇంట వేడుకైనా.. నలుగురు కలిసిన ఏ వేళైనా.. ఫొటో క్లిక్‌మంటుంది. అందమైన జ్ఞాపకం కెమెరా కన్నుల్లో మరింత అందంగా ముస్తాబవుతుంది. ఎన్నో భావాలకు, మరెన్నో మధురానుభూతులకు సాక్ష్యంగా నిలిచేది ఫొటో. ప్రకృతి అందాలు, పక్షుల సోయగాలు, సెలయేళ్ల హొయలు, నదీనదాల పరవళ్లు, ఆకాశ అద్భుతాలు, నేలమ్మ ఆనందాలు.. అన్నింటినీ ఇట్టే బంధించేస్తుంది కెమెరా. ఇప్పుడెందుకు ఫొటో ముచ్చట్లు అంటే.. ఈ రోజు 'ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం'!

సెల్ఫీ.. సెన్సేషన్ సృష్టించినా.. గ్రూపీ.. గ్రూపులు కట్టినా.. ఫొటోకు సాటి రావు. మానవ జీవితంలో ఫొటోగ్రఫీకి విడదీయలేని అనుబంధం ఉంది. దానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు, తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది.

రెండు గ్రీకు పదాల కలయికే 'ఫొటోగ్రఫీ'. ఫొటో అంటే కాంతి, గ్రఫీ అంటే గీయడం అని అర్థాలు. 'ఫొటోగ్రఫీ' అంటే.. కాంతితో చిత్రాన్ని గీయడం.

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జె.ఎమ్. డాగ్యూరే, జోసెఫ్ నైస్‌ఫొరెలు 1837లో 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను ప్రపంచానికి పరిచయం చేశారు. 'ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' డాగ్యూరే రూపొందించిన 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను అధికారికంగా గుర్తించింది. ఆ తర్వాత 1839, ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'ఫొటోగ్రఫీ ప్రాసెస్' పేటెంట్ హక్కులను సొంతం చేసుకుని, ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుతున్నారు.

మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. 1977 ముందు వరకు బ్రిటీష్ వాళ్లు, జమీందారులు, సిపాయిలు మాత్రమే ఫొటోలు తీసుకునేవారు. ఆ తర్వాత ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. లాలా దీనదయాళ్ భారత్‌లో తొలిసారిగా 'ఫొటోగ్రఫీ'కి శ్రీకారం చుట్టారు.

1860లో నలుపు, తెలుపు రంగుల ఫొటోలు కాస్త రంగుల్లోకి మారిపోయాయి. జేమ్స్ క్లార్క్ మ్యాక్స్‌వెల్ 'కలర్ ఫొటో'లకు ప్రాచుర్యం తెచ్చాడు.

- 1988లో మొదటి డిజిటల్ కెమెరా (ఫ్యుజీ డీఎస్-1పీ) అందుబాటులోకి వచ్చింది. ఫొటోను కంప్యూటరైజ్డ్ ఫైల్‌లో నిక్షిప్తం చేసుకునే సౌకర్యం వచ్చింది.
- మొదటి డిజిటల్ కెమెరాలో 1.4 మెగా పిక్సల్స్ మాత్రమే ఉండేది. ఆ కెమెరా ధర 10 వేల డాలర్లు.

స్మార్ట్ ఫోన్ రాక ముందు... ఎంతోమంది మెడలో కెమెరా వేసుకుని, లెన్స్ జూమ్ చేస్తూ.. తమకు ఇష్టమైన వాటిని ఫొటోలు తీస్తుండేవారు. అదో గొప్ప కళగా భావించేవారు. రాను రాను జనాలు కెమెరాలు కొనడం మానేశారు. కానీ ఆనాటి తరం కెమెరాల నుంచి ఈ నాటి అత్యాధునిక కెమెరాల వరకు అన్నింటికి చోటు కల్పిస్తూ హర్యానాలోని చక్కర్‌పూర్‌లో 'వింటేజ్ కెమెరా మ్యూజియం' ఇటీవలే ప్రారంభమంది. మనదేశంలోనే ఇది అతి పెద్దది కావడం విశేషం. దాదాపు ఇందులో 700 కెమెరాలు ప్రదర్శనకు ఉంచారు. 100 ఏళ్ల నాటి కెమెరాలను కూడా ఇక్కడ చూడొచ్చు. ఆదిత్యా ఆర్య అనే ఫొటోగ్రాఫర్ వీటిని సేకరించారు.




ప్రపంచంలోనే అతి ఎక్కువ ధర పలికిన కెమెరా 'డాగ్యురే టైప్'. ఇది 168 సంవత్సరాల క్రితం నాటిది. దీని ధర దాదాపు లక్షా ముప్పై రెండు వేల డాలర్లు కావడం విశేషం.

ఔనా!



కాకుల గుంపును 'మర్డర్' అంటారు.

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



ఉరుములకు ఆడవారి కన్నా మగవారే 5 రెట్లు ఎక్కువ ఉలిక్కిపడతారు.

టంగ్ ట్విస్టర్స్

1. How many yaks could a yak pack pack if a yak pack could pack yaks?
2. There's a sandwich on the sand which was sent by a sane witch.
3. There was a little witch which switched from Chichester to Ipswich.


నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏమ్మా! రాణీ! స్కూలుకు ఇంత ఆలస్యంగా వచ్చావేమిటి?
రాణి : మా నాన్నగారు రోడ్డు చూసుకుంటూ వెళ్లమన్నారు టీచర్! రోడ్డంతా చూస్తూ వచ్చేసరికి ఈ సమయమైంది.
టీచర్ : !!!!!!!!!!



క్రాస్ వర్డ్

music sound voice sports
editing reports weather announce



జవాబులు

చెప్పగలరా? : ఆయువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BOLD 2. SIGN 3. LIFT 4. COPY
జంతర్‌మంతర్ : 1.విద్యాలయం 2. సమావేశం 3. కారాగారం 4. దేవాలయం

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC Cinemas మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ ఇస్నాపూర్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

Asian Laxmikala Cinepride - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
Asian Multiplex Kukatpally - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
Asian Cinemas Attapur అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
Asian Radhika కాప్రా 10.30,1.25,7.25,10.30
Asian Shiva Ganga దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
Asian Cine Square - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
Asian Shah Shahenshah ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
PVR Inorbit Mall 10.20,1.30,4.40,7.50,11.00
PVR RK Complex బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR Central Mall ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR Froum Mall 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX GVK One Mall 11.15,1.00,4.10,7.25,10.40
INOX M.P. Mall 10.50,12.55,4.00,7.05,10.10
Big Cinemas Ameerpet 10.10,4.00,7.10,10.20
Big Cinemas Shameerpet ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinépolis Kukatpally 11.10,1.50,4.30,7.15,10.25
Cinépolis CCPL - Malkajgiri 10.10,1.15,4.20,7.25,10.30
Cinépolis Attapur 10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI Secunderabad ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet కొంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
Miraj Cinemas 11.30,2.30,8.00,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
BVK Multiplex L.B.Nagar 11.00,4.30,7.30,10.00
Asian Cinemas - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
Geetha Asian - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- వరంగల్ 12.45,3.55,7.05,10.15
SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

విజయవంతమైన 2వ వారం



సంధ్య 35 ఎంఎం ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC Cinemas **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00

SVC Cinemas **సంగీత** - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

PRASADS 11.00,2.00,7.45,10.45

PVR Cinemas Inorbit Mall మాదాపూర్ - 1.40,10.40

PVR Cinemas RK Complex బంజారాహిల్స్ - 10.50,4.10

PVR Cinemas Central Mall పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30

PVR Cinemas Froum Mall 11.05,4.20,7.30,10.45

INOX GVK One Mall ఎ/సి - 1.35,4.25,10.15

INOX M.P. Mall Kachiguda కాచిగూడ ఎ/సి - 4.30,10.30

BIG Cinemas Ameerpet అమీర్‌పేట్ - 4.20,10.20

BIG Cinemas Shameerpet శామీర్‌పేట్ - 10.20PM

Cinépolis Kukatpally ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40

Cinépolis CCPL - Malkajgiri ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40

Cinépolis Attapur అత్తాపూర్ 10.20,4.20,7.15

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 11.15,6.15

శివ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15

షా మల్టీప్లెక్స్ ఎ/సి - హెచ్‌ఎంటి చింతల్ 2.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

SVC Cinemas **ఈశ్వర్** - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

Asian SPR Multiplex Kukatpally ఎ/సి - 10.50,4.30,10.20

Asian Cinemas Attapur 10.50,4.30,7.30

Asian Radhika Movieplex Kapra కాప్రా - 10.50,4.25,10.20

Asian Cine Square Uppal 10.40,1.40,7.40,10.30

Cine Planet 10.35,4.25,7.10

Miraj Cinemas ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40

T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00

BVK Multiplex L.B.Nagar 11.00,2.00,10.20

Asian Cinemas హన్మకొండ - 10.40,4.30,10.25

Geetha Asian నిజామాబాద్ - 1.40,4.30,7.40

SVC Cinemas ఎ/సి - కరీంనగర్ 4.30,10.25

SD Cinemas Warangal - వరంగల్ 12.10,3.15,6.25,9.40

గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45

శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00

లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15

వెంకటసాయి 70 ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00



శ్రీమయూరి

70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.15,2.15

లక్ష్మీకళా - మూసాపేట్ | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ | ఎంక్యూబ్ - అత్తాపూర్

వెంకట్రామా - వరంగల్ | పవన్ ఎ/సి - నిజామాబాద్ | భువనేశ్వరి - ఐజా
రాజా డీలక్స్ - కరీంనగర్ | సాయికృష్ణ - కోదాడ | కిన్నెరసాని - ఖమ్మం
బృందావన్ - వనపర్తి | అలంకార్ - సూర్యాపేట | శ్రీనివాస - తాండూర్
మహేశ్వరి - మహబూబ్‌నగర్ | శ్రీనివాస - ఆమన్‌గల్ | SSV గణేష్ - షాద్‌నగర్
కృష్ణ ఎ/సి - సత్తుపల్లి | లక్ష్మీ ఎ/సి - శంకర్‌పల్లి

Contact Nos. 9391013613 / 9849051354

నేడే చూడండి



అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్
11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ సినీప్రైడ్ మల్టీప్లెక్స్ - మూసాపేట్
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి

PRASADS PVR INOX AMEERPET SHAMEERPET Cinépolis Cinépolis Cinépolis Cine Planet ASIAN ASIAN CINEPRIDE ASIAN ASIAN ASIAN RADHIKA ASIAN SHIVA GANGA Cinetown MULTIPLEX SHAH SHAMSHEHAR ASIAN GEETHA ASIAN

Contact - 9296509333



శ్రీమయూరి
70 ఎంఎం ఎ/సి
ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
6.15,9.15

నేడే చూడండి



దేవి

70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మహాలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - కొత్తపేట్ 11.00,2.00
శివపార్వతి 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 1.00,3.30,8.15,10.45
PVR మాదాపూర్ 11.35,2.20,7.35,10.20
PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00
PVR - పంజాగుట్ట 4.55,7.40,10.20
PVR కూకట్‌పల్లి 11.10,1.50,5.00,7.35,10.50
INOX బంజారాహిల్స్ 11.00,4.40,7.20,10.00
INOX - కాచిగూడ 10.20,5.25,9.50
AMEERPET - అమీర్‌పేట్ 11.00,1.50,7.40
SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్ 1.50,7.40
Cinépolis - కూకట్‌పల్లి 11.40,2.15,7.50
Cinépolis - మల్కాజ్‌గిరి 11.00,2.20,7.55,10.45
Cinépolis - అత్తాపూర్ 11.10,2.00,7.35
Cine Planet ఎ/సి - కొంపల్లి 10.50,4.00,7.40
- దిల్‌సుఖ్‌నగర్ 11.40,2.20,7.40
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,9.15
ASIAN సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,4.50,7.50
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 10.50,4.50
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.40,10.40
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా 1.50,7.40
MULTIPLEX - ఎల్.బి.నగర్ 11.15,4.45,10.15
ASIAN శ్రీదేవిమాల్ ఎ/సి - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ ఎ/సి - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.30,9.30
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 1.50,4.30,7.10
సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30,6.30,9.30
గంగా మల్టీప్లెక్స్ ఎ/సి - గడ్డిఅన్నారం 2.15,9.15
షెహన్ షా - హెచ్ఎంటి చింతల్ 11.30 AM
స్వప్న ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
అంబ - మెహిదీపట్నం 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
సాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00

జెమిని కాంప్లెక్స్ - వరంగల్ | **శ్రీదేవి** 70 ఎ/సి - నిజామాబాద్
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం | **కృష్ణప్రియ** ఎ/సి - కోదాడ
సాయికృష్ణ - కరీంగనగర్ | **దుర్గా** కళామందిర్ - జగిత్యాల
శ్రీనివాస - మహబూబ్‌నగర్ | **విశ్వరూప** ఎ/సి - కొత్తగూడెం

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70 ఎంఎం ఏ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30


రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR INORBIT MALL మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.25,4.25
PVR CENTRAL MALL పంజాగుట్ట - 12.00,4.10
PVR FROUM MALL 10.35,1.15,7.25,10.15
INOX GVK బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ - 10.20,5.00
BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి ఏ/సి - 1.55,7.30
Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis ATTAPUR అత్తాపూర్ ఏ/సి - 1.55,7.30
ASIAN MULTIPLEX KUKATPALLY కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN CINEMAS ATTAPUR అత్తాపూర్ ఏ/సి - 1.40,7.20
ASIAN RADHIKA MOVIEPLEX కాప్రా ఏ/సి - 4.40,10.40
ASIAN CINE SQUARE UPPAL ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కొంపల్లి - 1.25,4.15,10.15
MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
BVK MULTIPLEX L.B.NAGAR ఏ/సి - 2.00,4.40,7.30
ASIAN CINEMAS హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
SVC కరీంనగర్ - 6.15,9.15
S2 CINEMAS వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఏ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఏ/సి - మియాపూర్ 2.15,9.45
గంగ మల్టీప్లెక్స్ ఏ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
షెహెన్ షా 70 ఏ/సి - హెచ్ఎంటి చింతల్ 2.30,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఏ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 35 ఎంఎం ఏ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఏ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఏ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఏ/సి - ఐడిఏ బొల్లారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఏ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఏ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఏ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఏ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

వినాయక చవితి శుభాకాంక్షలతో... "పెళ్ళిచూపులు" ఫేమ్
"విజయ్ దేవరకొండ" నటించిన
YOUTHFUL ENTERTAINER

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



శ్రీమయూరి
70 ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

లక్ష్మీకళ - మూసాపేట్
సినీస్క్వేర్ ఏ/సి - ఉప్పల్
జిపిఆర్ ఏ/సి - కూకట్‌పల్లి
ఎంక్యూబ్ ఏ/సి - అత్తాపూర్
రాధిక ఏ/సి - కాప్రా
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా ఏ/సి - చింతల్
PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఏ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఏ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఏ/సి - కాచిగూడ
BIG Cinemas బిగ్‌సినిమాస్ ఏ/సి - అమీర్‌పేట్

లియోనియో ఏ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఏ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఏ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఏ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఏ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
T ఏ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
Cinetown సినీటౌన్ ఏ/సి - మియాపూర్
BVK MULTIPLEX విజయలక్ష్మి ఏ/సి - ఎల్.బి.నగర్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతీమ ఏ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

KFC ENTERTAINMENT

ఇబ్రహీంపూర్ పాఠశాలకు డబుల్ ధమాకా



ఇబ్రహీంపూర్‌లోని ప్రాథమికోన్నత పాఠశాల

- ఇటీవల రాష్ట్ర, ఇప్పుడు జాతీయ స్థాయి స్వచ్ఛ విద్యాలయ పురస్కార్‌కు ఎంపిక
- 1న ఢిల్లీలో అవార్డుతో పాటు రూ. 50,000 ప్రదానం
- అభివృద్ధికి మంత్రి హరీశ్ ప్రత్యేక చొరవ

సిద్దిపేట రూరల్: ఇటీవల రాష్ట్ర స్థాయి 'స్వచ్ఛ పురస్కార్' పొందిన ఇబ్రహీంపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ఇప్పుడు జాతీయ స్థాయి స్వచ్ఛ పురస్కార్‌కు ఎంపికైంది. భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ప్రోత్సాహం, ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల అచరణనే దీనికి కారణం. 'ఇబ్రహీంపూర్' ఇప్పటికే జాతీయ అవార్డులు అందుకున్న విషయం తెలిసిందే. ఈ పాఠశాలలో విద్యార్థులు పరిశుభ్రత పాటించడంలో, నైపుణ్యం పెంపొందించుకోవడంలో ముందుంటారు. మలమూత్ర విసర్జనకు మరుగుదొడ్లనే వినియోగిస్తారు. గ్రామంలోని పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలకే వెళ్తారు. గతంలో ఒకే రోజు రెండు లక్షల మొక్కలు నాటినందుకు గ్రామానికి వచ్చిన గవర్నర్ నరసింహన్ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల ఆవరణలో మొక్కల పెంపకం తీరును చూసి హర్షం వ్యక్తంచేశారు. 2016-2017 జాతీయ స్వచ్ఛ విద్యాలయ పురస్కార్‌ను సెప్టెంబర్ 01న ఢిల్లీలోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అడిటోరియంలో నిర్వహించనున్న కార్యక్రమంలో అందజేస్తారు. ఈ అవార్డుతో పాటు రూ. 50వేల నగదును కేంద్ర ప్రభుత్వం అందించనుంది. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, పారిశుధ్యం కార్యక్రమాల వల్ల విద్యార్థులు చైతన్యవంతులయ్యారు. ప్రజలు గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటూ తమ పిల్లలు చదువుతున్న పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ప్రతి నెలా పాఠశాలలో తల్లితండ్రుల సమావేశం నిర్వహిస్తూ పాఠశాల పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ తదితర అంశాలపై ఉపాధ్యాయులతో చర్చిస్తుంటారు. ఉపాధ్యాయుల ప్రత్యేక చొరవతో విద్యార్థులు పరిశుభ్రత పాటించడం, క్రమశిక్షణ, మొక్కల సంరక్షించడం అలవర్చుకున్నారు. మంత్రి హరీశ్‌రావు చొరవతో పాఠశాలలో మరుగుదొడ్లు, వంటగది, డైనింగ్ హాల్, నీటి సౌకర్యం కల్పించారు.

పురస్కార్ ఎంపిక విధానం

ఈ పురస్కారం కోసం దేశంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తారు. 2016-17 విద్యా సంవత్సరానికి గాను రాష్ట్రంలోని 14 పాఠశాలలు ఎంపికయ్యాయి. అందులో ఇబ్రహీంపూర్ పాఠశాల ఒకటి.





డైనింగ్ హాల్‌లో భోజనం చేస్తున్న విద్యార్థులు, సబ్బుతో ప్లేట్లు శుభ్రం చేసుకుంటున్న విద్యార్థులు, పాఠశాల అవరణ



గడిపెద్దాపూర్‌లోని వేంకటేశ్వరాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్న భక్తులు

అంగరంగ వైభవంగా సామూహిక వరలక్ష్మీవ్రతం

అల్లాదుర్గం: శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా అల్లాదుర్గం మండలంలోని గడిపెద్దాపూర్ వేంకటేశ్వర ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతంతో పాటు కూంకుమార్చన కార్యక్రమాన్ని మహిళలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచే ఆలయానికి చేరుకుని కలశాన్ని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రముఖ పురోహితులు నర్సింహాచారి ఆధ్వర్యంలో పూజలను నిర్వహించి మొక్కలను తీర్చుకున్నారు.



చేర్యాల పట్టణ వీధులగుండా బండ్లను ఊరేగిస్తున్న భక్తులు

ఘనంగా బండ్ల ఊరేగింపు

చేర్యాల: శ్రావణమాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం చేర్యాలలో మహంకాళీ దేవతకు బండ్ల, బోనాల ఊరేగింపు కార్యక్రమాన్ని అత్యంత భక్తి ప్రపత్తులతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పెద్దమ్మగడ్డ కాలనీలోని మహంకాళీ, పెద్దమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారంగా రైతులు, గ్రామస్థులు బండ్లతో గ్రామంలోని ప్రధాన వీధులగుండా మహంకాళీ ఆలయానికి ఊరేగింపుగా చేరుకున్నారు. పోతరాజు వేషధారణలో ఉన్న పంబాల పూజారి అమ్మవారికి మేకను బలిచ్చారు. నోటితో గావు పట్టి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. డప్పుచప్పుళ్ల దరువు మధ్య యువకులతో కలిసి చిందేశారు. వర్షాలు సంమృద్ధిగా కురవాలని వేడుకున్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు నివేదించారు. వేడుకల్లో ప్రజాప్రతినిధులు, కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.



మహంకాళి అమ్మవారికి బోనం తీసుకెళ్తున్న మహిళలు

యూనివర్సిటీ పనుల్లో వేగం పెంచాలి

- నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు
- కాంట్రాక్టర్లు, అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

ములుగు: హార్టికల్చర్ యూనివర్సిటీ పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. శుక్రవారం ములుగులోని హార్టికల్చర్ యూనివర్సిటీ భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పోచారం మాట్లాడుతూ భవన నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. పనులను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి సకాలంలో పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా అధికారులు, కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఆయనవెంట ఆర్డీవో విజయేందర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, కాంట్రాక్టర్లు తదితరులున్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి పోచారం



అధికారులను పనుల గురించి అడుగుతున్న మంత్రి

'పారదర్శకతను పెంపొందించేందుకే ఈ-పాస్'



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

గజ్వేల్‌అర్బన్: ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించేందుకే ఈ-పాస్ విధానాన్ని అమలు చేస్తున్నామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. గజ్వేల్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో రేషన్ బియ్యం పంపిణీ, దీపం కనెక్షన్ల మంజూరుపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రేషన్ విధానంలో పారదర్శకతను పెంపొందించేందుకు ఈ-పాస్ విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. అంతేకాకుండా రేషన్ డీలర్లు తమ డీడీలు చెల్పించేందుకు కార్యాలయాల చుట్టూ తిరగకుండా బయోమెట్రిక్ విధానంతో నేరుగా షాప్ నుంచే చెల్లించుకునేలా కృషి చేస్తున్నామన్నారు. 25 తేదీలోగా రేషన్ సరుకులను పంపిణీ చేయాలని ఆయన రేషన్ డీలర్లకు సూచించారు. పేదలందరికీ దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు అందించేందుకు కృషి చేస్తున్నామని వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయనవెంట గజ్వేల్ తహసీల్దార్ భిక్షపతి, ఎంఎల్ఎస్‌పాయింట్ ఇన్‌చార్జి విజయలక్ష్మి తదితరులున్నారు.